పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 02 | సంచిక :167 | శుక్రవారం 18-09-2026 | పేజీలు 12 | వెల 5/-

## నవోదయ బడుల్ని అడ్డుకోవడమేంటి?

**మీ ఆలోచనా విధానాన్ని మార్చుకోండి**

**హిందీ బోధన ఉండకూడదంటే ఎలా?**

**తమిళనాడు సర్కార్‌ను నిలదీసిన సుప్రీంకోర్టు**




**చెన్నై, సెప్టెంబరు 17: మీడియా టుడే**
నవోదయ పాఠశాలల్ని అడ్డుకోవడమేంటని సుప్రీంకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించింది. తమిళనాడు గడ్డపై హిందీని బోధించకూడదనే వైఖరి ఉండకూడదని, నవోదయ పాఠశాలల ఏర్పాటు రాష్ట్ర విధానానికి విరుద్ధం కాదని వ్యాఖ్యానించింది. భాషా విధానంపై కేంద్రంతో కూలంకషంగా చర్చించాలని హితవు పలికింది. నవోదయ పాఠశాలల ఏర్పాటు కోసం భూములను గుర్తించడానికి మరో మూడు నెలల పాటు గడువు ఇస్తామని, ఆ లోపు ప్రతి జిల్లాలోనూ భూముల్ని గుర్తించాల్సిందేనని స్పష్టం చేసింది. తమిళనాట ప్రభుత్వం మారినందున, ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు స్పష్టం చేసింది. 'నవోదయ పాఠశాలల ఏర్పాటును వ్యతిరేకించడానికి కారణమేంటి? హిందీని బలవంతంగా రుద్దుతారన్న భావనేనా? నవోదయ పాఠశాలల విషయంలో తమిళనాడు ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి. తమిళనాడు ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కూర్చొని చర్చించి ఒక నిర్ణయానికి రావాల్సివుంది' అని ధర్మాసనం సూచించింది. తమిళనాట నవోదయ పాఠశాలల ఏర్పాటును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ పీవీ నాగరత్న నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది హిందీ నేర్చుకోవడంపై ఎలాంటి నిషేధం లేదని వివరించారు. ప్రతి రాష్ట్రానికి దాని సొంత విద్యా విధానం ఉంటుందని, నవోదయ పాఠశాలలు రాష్ట్ర విద్యా విధానానికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ఇది ప్రభుత్వ విధానానికి సంబంధించిన సమస్య అని, హిందీని బలవంతంగా రుద్దడమే ఏకైక కారణం కాదని వాదించారు. ఆర్థిక సమస్యలు కూడా వున్నాయని వివరించారు. అందువల్ల నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆదేశించరాదని అభ్యర్థించారు.

# 2004 వరకు కేసీఆర్‌కు ఎకరా భూమి లేదు

- ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనే వెల్లడించారు - కేటీఆర్ పేరుతో ఉన్న వ్యవసాయ భూమి
- ఎకరా అని 2009 అఫిడవిట్లో చూపారు- ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయ్?
- భూస్వాముల కుటుంబమైతే- భూముల వివరాలు ఎందుకు దాచారు?
- నిలదీసిన మంత్రి పొంగులేటి - బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబానికి
- ఆస్తులు.. ఉద్యమకారులకు అప్పులని వ్యాఖ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 17 మీడియా టుడే**
తనకు 2004 వరకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని అదే ఏడాది కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ స్వయంగా వెల్లడించారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివ్వ?సరెడ్డి తెలిపారు. సున్నా ఎకరాల నుంచి వేల కోట్ల ఆస్తులకు ఎదిగిన భూబకాసురుడు కేసీఆర్ అని గురువారం ఎక్స్ వేదికగా మంత్రి మండిపడ్డారు. ఎకరా భూమి కూడా లేదని తెలిపిన కేసీఆర్‌కు.. ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక పదేళ్ల పాలనలో కేసీఆర్ భూములు భారీగా పెరిగాయని 2004 నాటి ఆయన ఎన్నికల అఫిడవిట్ స్పష్టం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కుటుంబానికి రూ.కోట్ల ఆస్తులు సమకూరితే.. తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలాయన్నారు. ఇవాళ కేసీఆర్ వద్ద రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయంటే పేదలు, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లనే సాధ్యమైందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద రూ.లక్ష కోట్ల ఆస్తులను కల్వకుంట్ల కుటుంబం అక్రమంగా సంపాదించిందన్నారు. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న కేటీఆర్.. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో వాటిని ఎందుకు చూపలేదు... అంటే ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారా..? ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో, 24 మండలాల్లో, 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉందని, ఇదంతా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం శాసనసభలో ప్రశ్నించారని... ఇదే కాకుండా బినామీల పేరుతోనూ వందల ఎకరాలు దోచుకున్నారని, రాష్ట్రాన్ని దోపిడీ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరుతో ఎర్రవల్లి, జన్వాడ, మర్కూక్, వెంకటాపూర్ పరిధిలో 123.19 ఎకరాలు ఉందన్నారు. అయితే 2009 ఎన్నికల సమయంలో కేటీఆర్ ఇచ్చిన అఫిడవిట్‌లో మాత్రం రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట్ మండలం దేవరయాంజల్ సర్వే నంబరు 437లో ఎకరం వ్యవసాయ భూమి మాత్రమే ఉందని, దాని విలువ రూ.50 లక్షలుగా చూపారని మంత్రి



తెలిపారు. కాగా కేటీఆర్ భార్య పేరుతో వ్యవసాయేతర భూమి అల్వాల్ పాకల్‌కుంట సర్వే నంబరు 569,676 పరిధిలో 660 గజాలు ఉందని, దాని విలువ రూ.67.20 లక్షలుగా చూపారన్నారు..

# సుస్థిరతతోనే పెట్టుబడులు!

**మోదీ.. సరైన సమయంలో సరైన నాయకుడు**

**25 ఏళ్లుగా ప్రభుత్వాధినేతగా ఉండడం మాములు విషయం కాదు..**

**దేశాన్ని ప్రగతి దిశగా నడుపుతున్నారు**

**జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు**

**మేకిన్ ఇండియాను బలోపేతం చేశారు**

**నదుల అనుసంధానం ఆయనతోనే సాధ్యం**

**మహిళలకు 33శాతం కోటా.. గేమ్ చేంజర్**

**ఏపీకి కేంద్రం నుంచి పెద్దఎత్తున సహకారం**

**వారాణసీ-వడ్‌నగర్ సేవా అభియాన్‌లో సీఎం**

**అవి వస్తే ఉపాధి, అభివృద్ధి: చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబరు 17 మీడియా టుడే**
'సుస్థిరతతో నమ్మకం పెరుగుతుంది. నమ్మకంతో పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడుల వల్ల ఉద్యోగాలు సమకూరుతాయి. అభివృద్ధీ జరుగుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీని దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడిగా అభివర్ణించారు. మోదీ పాతికేళ్ల ప్రజాప్రస్థానాన్ని పురస్కరించుకుని గురువారం వారాణసీలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 'వారాణసీ-వడ్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు.దేశాన్ని మోదీ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తన ప్రసంగంలో పిలుపిచ్చారు. కాశీ పుణ్యక్షేత్రం మోదీ కర్మభూమి అని.. వారాణసీకి నేతను ఎన్నుకోవడమే కాదు...దేశానికి ఓ గొప్ప నాయకుడిని అందించిందని తెలిపారు. 'వీకేఎస్ అనేది అభివృద్ధి మంత్రం.. ఈ మంత్రంతో దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతోంది. వీ అంటే వడ్‌నగర్.. కే అంటే కాశీ.. ఎస్ అంటే సెప్టెంబరు' అని చెప్పారు. ఎన్‌డీఏ ఐక్యతే దేశానికి బలమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం పెద్దఎత్తున సాయం అందిస్తోందన్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు ఇస్తున్న మద్దతును రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువలేరని తెలిపారు. దేశంలో భిన్న సంస్కృతులు, భిన్న భాషలు ఉన్నా.. దేశాభివృద్ధి, ఆత్మనిర్భరతే మన లక్ష్యమన్నారు. సుస్థిరత వల్లే ఇది సాధ్యమవుతుందని స్పష్టంచేశారు.

**ప్రపంచం సంక్షోభంలో కూరుకుపోతున్న వేళ**
మోదీ ప్రభుత్వ విజయాలను చంద్రబాబు వివరించారు. 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని.. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయని చెప్పారు. 'జల్‌జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఇవి అంకెలు మాత్రమే కాదు.. వీటి వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి-సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. ఇందులో ఎలాంటి మధ్యవర్తులూ లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగదు జమ చేస్తున్నారు' అని తెలిపారు. ప్రపంచంలో వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న వేళ నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారని.. ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ గ్లోబల్ విధానాలతో మేకిన్ ఇండియా కానట?స్టను బలోపేతం చేశారని ప్రశంసించారు. 'గతంలో రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం, ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరాం. టెక్నాలజీని పూర్తి స్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీయే. మహిళా సంక్షేమం, సాధికారత కోసం ఆయన కృషి అపూర్వం.. బేటీ బచావో-బేటీ పడావో, లఖ్‌పతి దీదీ స్కీంలు ఇందుకు నిదర్శనం. ఉజ్వల పథకం ద్వారా క్లీన్ ఫ్యూయల్‌ను ప్రోత్సహిస్తున్నారు. ముద్ర పథకం పెట్టుబడులు సమకూరుస్తోంది. స్వయం సహాయక సంఘాలు నమ్మకాన్ని పెంచుతున్నాయి. నారీశక్తి అధినియం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నారు. ఇది గేమ్ చేంజర్ కాబోతోంది' అని చెప్పారు.

**వన్ గ్రిడ్ వన్ నేషన్ మోదీ ఘనతే**
దేశం మొత్తానికి ఒకే పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన ఘనత మోదీదేనని సీఎం పేర్కొన్నారు. 'దేశం నలుమూలలకూ కనెక్టివిటీ పెంచారు. వందే భారత్ రైళ్లను ప్రారంభించారు.. బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయి. నదుల అనుసంధానం మాత్రం పెండింగ్‌లో ఉంది.. ఇది కూడా మోదీ ద్వారానే సాధ్యమవుతుంది. బ్రహ్మపుత్ర, గంగ, మహానది, కావేరి, గోదావరి నదులను అనుసంధానం చేస్తే దేశానికి తిరుగుండదు. మోదీ సారథ్యంలో అభివృద్ధి పట్టణాలకే కాదు.. గ్రామీణ ప్రాంతాలకూ చేరింది' అని తెలిపారు. ప్రపంచం ముందు భారత్‌ను తిరుగులేని శక్తిగా నిలబెట్టిన ఘనత మోదీదేనన్నారు. ఎవరైనా మన దేశంపై దాడి చేయాలంటే భయపడేలా చేశారని తెలిపారు. 'నేను కూడా నక్సలిజాన్ని ఎదుర్కొన్నాను.. నన్ను నక్సలైట్లు టార్గెట్ చేశారు.. కానీ ఇప్పుడు దేశంలో నక్సలిజం, మావోయిజం అనేదే లేకుండా చేశారు. దటీజ్ నరేంద్ర మోదీ.' అని చెప్పారు.

**కాశీ విశ్వనాథుడికి ప్రత్యేక పూజలు**
కాశీవిశ్వనాథుడిని చంద్రబాబు దర్శించుకున్నారు. యోగి ఆదిత్యనాథ్, రాజ్‌నాథ్, చిరాగ్ పాసవాన్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వనాథుడిని పవిత్ర జలాలతో అభిషేకించారు. అర్చకులు ఆశీర్వదించి.. తీర్థప్రసాదాలు అందించారు. కేంద్ర మంత్రులు, యూపీ సీఎంతో కలిసి ఆలయ ప్రాంగణంలోని భక్తులకు సీఎం ప్రసాదం పంచారు. ఆయన వెంట ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీశ్ ఉన్నారు.

**హిందీలో ప్రారంభించి.. హిందీలోనే ముగించారు..!**
'ఆజ్ మై కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ.. యే మేరేలియే గర్వ్ కా క్షణ్ హై' అంటూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 'దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై.. నయా భారత్ హై.. ఆత్మ నిర్భర్ భారత్ హై' అంటూ నినదించారు.

## 5 నిమిషాల్లోనే 80 మంది భారతీయ ఉద్యోగుల తొలగింపు

**అమెరికాలో బ్యాంకు నిర్ణయం**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: మీడియా టుడే**
అమెరికాలో సాధారణంగా సాయంత్రం షిఫ్టులో పనిచేసే ఉద్యోగులకు గూగుల్ మీట్‌తో విధులు ముగుస్తాయి. కానీ అమెరికాలోని ఓ బ్యాంకులో పనిచేసే 80 మంది భారతీయ ఉద్యోగులకు ఓ గూగుల్ మీట్ విషాదాన్ని నింపింది. కేవలం అయిదంటే అయిదు నిమిషాల వ్యవధిలో వారందర్నీ మూకుమ్మడిగా ఉద్యోగం నుంచి తొలగించారు. కస్టమర్ సర్వీసు విభాగానికి చెందిన వారు సాయంత్రం 6.30 షిఫ్టులో పనిచేస్తుంటారు. ఆ రోజున వారిని వర్క్ ఫ్రం హోం చేయాలని సంబంధిత అధికార్లు సూచించారు. రాత్రి 9.30కి గూగుల్ మీట్ ఉందని చెప్పారు. ఏదో రొటీన్ మీటింగ్ అని అనుకుంటే మొత్తం 80 మందిని తొలగిస్తున్నట్టు ప్రకటించారు. భారతీయ బృందం పనితీరు ఆశించినంతగా లేనందునే తొలగించినట్టు తెలిపారు.

## ఆపరేషన్ పోలో.. ఒక అద్భుతం

**హైదరాబాద్ విమోచన పోరాటం.. ప్రజా ఉద్యమం**

**విమోచన దినోత్సవ వేడుకలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్**

**విమోచన వీరుల త్యాగాలు చిరస్మరణీయం: గవర్నర్ శుక్లా**

**హైదరాబాద్, సెప్టెంబరు 17 మీడియా టుడే**



హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ఒక అద్భుతమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పలు సంస్థానాలు ఆనాడు భారత్‌లో విలీనమయ్యాయని, హైదరాబాద్ సంస్థానం విలీనానికి నిజాం రాజు నిరాకరించడంతో 'ఆపరేషన్ పోలో' పేరిట సైనిక చర్య చేపట్టారని గుర్తుచేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ పటేల్ విగ్రహానికి, వార్ మెమోరియల్ స్థూపం వద్ద యుద్ధ వీరులకు నివాళులర్పించారు. కేంద్ర సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'రాంజీ గోండు, కుమ్రంభీం, తుర్రేబాజ్‌ఖాన్ వంటి వారి త్యాగాల వల్లే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన వీరులను స్మరించుకునేందుకు 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్ విమోచన పోరాటం ఒక ప్రజా ఉద్యమం.. విద్యార్థులు, మేధావులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, రైతులు, సామాన్య పౌరులు కూడా ఇందులో పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రముఖ వ్యక్తులు మాత్రమే చరిత్రను లిఖించరు.. సామాన్యుల త్యాగాలు కూడా చరిత్రను నిర్మిస్తాయ'న్నారు. అసాధ్యమనుకున్న హైదరాబాద్ సంస్థాన విలీనాన్ని సర్దార్ పటేల్ సుసాధ్యం చేశారని కొనియాడారు. 'రాజకీయ విలీనం భూభాగాలను ఏకం చేస్తే రాజ్యాంగ ప్రజాస్వామ్యం ప్రజలను ఏకం చేస్తుంది. ప్రతి భారతీయుడికీ సమాన హక్కులు, సమాన గౌరవం, సమాన అవకాశాలు లభించినప్పుడే జాతీయ ఐక్యత మరింత బలపడుతుంద'న్నారు. భారత్ ఎప్పటికీ ఒక్కటేనని, దేశ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగడమే సర్దార్ పటేల్‌కు నిజమైన నివాళి' అని చెప్పారు. 'నక్సల్‌రహిత భారత్.. ప్రధాని మోదీ లక్ష్యమని, ఇందులో కేంద్ర బలగాల పాత్ర ప్రశంసనీయమన్నారు. దేశంలో వామపక్ష తీవ్రవాదం అంతమైందని పేర్కొన్నారు. విమోచన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు.

# టాటా గ్రూపులో ముసలం



ముంబై: దేశంలో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్‌లో ముసలం ముదురుతోంది. గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్, దాని ప్రమోటర్లైన టాటా ట్రస్ట్‌ల మధ్య ఏడాదికి పైగా కొనసాగుతున్న విభేదాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. గురువారం ముంబైలోని టాటా సన్స్ ప్రధాన కార్యాలయం (బాంబే హౌస్)లో దాదాపు 3 గంటల పాటు సమావేశమైన కంపెనీ బోర్డు సభ్యులు తీసుకున్న అనూహ్య నిర్ణయాలే ఇందుకు కారణం. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా పునర్నియామకాన్ని కోరుకోవడం లేదని ఇదివరకే ప్రకటించిన నటరాజన్ చంద్రశేఖరన్‌కు కంపెనీ బోర్డు మరో ఐదేళ్లు సారథ్య బాధ్యతలు కట్టబెట్టింది. చంద్రను అభ్యర్థించి, ఒప్పిం చి మరీ మూడోసారి చైర్మన్‌గా నియమించింది. అంతేకాదు, ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కంపెనీ షేర్లను మార్కెట్లో నమోదు చేయాలని కూడా బోర్డు నిర్ణయించింది. అయితే, టాటా ట్రస్ట్‌ల చైర్మన్, టాటా సన్స్ బోర్డు సభ్యుల్లో ఒకరైన నోయల్ టాటా ఈ రెండు నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారు. బోర్డు సమావేశంలో చంద్రను చైర్మన్‌గా పునర్ నియమించాలన్న తీర్మానానికి వ్యతిరేకంగా నోయల్ ఓటు వేశారు. అయితే, మెజారిటీ (నలుగురు) సభ్యుల అనుకూల ఓటింగ్‌తో ఈ తీర్మానానికి ఆమోదం లభించింది. కానీ, ఈ తీర్మానం చట్ట విరుద్ధమని, చెల్లుబాటు కాదంటూ నోయల్ సారథ్యంలోని టాటా ట్రస్ట్‌లు వెం టనే ప్రకటన విడుదల చేశాయి. కాగా బోర్డు తాజా నిర్ణయాలను నోయల్ కోర్టులో సవాలు చేసే అవకాశముంది.

**టాటా ట్రస్ట్‌లు చెబుతున్న కారణమిది..**
చంద్రశేఖరన్‌ను మూడోసారిగా చైర్మన్‌గా నియమిస్తూ టాటా సన్స్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని నోయల్ నేతృత్వంలోని టాటా ట్రస్ట్‌లు వ్యతిరేకించాయి. చైర్మన్‌గా పునర్నియామకం కోరుకోవట్లేదని ఈ ఆగస్టులో చంద్ర చేసిన ప్రకటన ఆయన సొంత నిర్ణయమని, అందులో బోర్డు ప్రమేయం లేదన్నాయి. చంద్ర నిర్ణయాన్ని అంగీకరించడంతోపాటు టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (ఏఓఏ) ప్రకారంగా కొత్త చైర్మన్ నియామకం కోసం ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. అంతేకాదు, చంద్ర పునర్నియామకం కోసం ఓటింగ్ ద్వారా జరిగిన తీర్మానం చట్టబద్ధంగా చెల్లుబాటు కాదని కూడా టాటా ట్రస్ట్‌లు వాదిస్తున్నాయి. ఎందుకంటే, టాటా ట్రస్ట్‌ల తరఫున టాటా సన్స్ బోర్డులో నియమించిన ఇద్దరు డైరెక్టర్లు సానుకూలంగా ఓటు వేస్తేనే తీర్మానం చెల్లుబాటు అవుతుందన్నది నోయల్ వాదన. టాటా ట్రస్ట్‌లు నామినేట్ చేసిన బోర్డు సభ్యుల్లో ఒకరైన నోయల్ టాటా పునర్ నియామకాన్ని వ్యతిరేకించగా.. మరో సభ్యుడు వేణు శ్రీనివాసన్ మాత్రం అనుకూలంగా ఓటు వేశారు. ఈ విషయంపై తమ వాదనను బలపరుస్తున్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అభిప్రాయాన్ని కూడా టాటా సన్స్‌కు బోర్డుకు నోయల్ సమర్పించడం జరిగిందని, కానీ బోర్డు ఆ అభిప్రాయాన్ని పట్టించుకోలేదని టాటా ట్రస్ట్‌లు తమ ప్రకటనలో పేర్కొన్నాయి.

**వేణు శ్రీనివాసన్‌ను అడ్డుకునే ప్రయత్నం**
చంద్ర పునర్ నియామకం కోసం జరిగిన ఓటింగ్‌తో పాటు టాటా సన్స్ లిస్టింగ్‌పై నిర్ణయంతో పాలుపంచుకోవద్దని వేణు శ్రీనివాసన్‌ను టాటా ట్రస్ట్‌లు బుధవారమే కోరాయి. అయితే, శ్రీనివాసన్ మాత్రం ట్రస్ట్‌ల నిర్దేశాలను తోసిపుచ్చి టాటా సన్స్ బోర్డు సమావేశంలో చంద్ర పునర్నియామకంతో పాటు లిస్టింగ్‌ను బలపరిచారు. కంపెనీ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవడం సభ్యుడిగా తన బాధ్యతని శ్రీనివాసన్ ట్రస్ట్‌లకు గట్టిగా జవాబిచ్చారు.

**టాటా సన్స్ బోర్డు ముందుకు**
**ఎస్‌పీ గ్రూప్ వాటా విక్రయ ప్రతిపాదన**
టాటా సన్స్‌లోని 18 శాతం వాటాలో కొంత విక్రయం ద్వారా కనీసం రూ.25,000 కోట్ల వరకు సమకూర్చుకోవాలనుకుంటున్న షాపూర్‌జీ పల్లోంజీ (ఎ?సపీ) గ్రూప్ ప్రతిపాదనను నోయల్ టాటా.. బోర్డుకు సమర్పించారు. తద్వారా ఎస్‌పీ గ్రూప్‌లకు నిధుల కొరత తీరనుంది. అలాగే, టాటా సన్స్‌ను తప్పనిసరిగా లిస్ట్ చేయాలంటున్న ఎస్‌పీ గ్రూప్.. తనకు అత్యవసరమైన నిధులు సమకూరితే పట్టు వీడవచ్చని టాటా ట్రస్ట్‌లు ఆశిస్తున్నాయి.

# తెలంగాణ చరిత్రలో మహోన్నత ఘట్టం

**ప్రజాపాలనకు మార్గదర్శకం.-ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**

**ములుగులో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా**

**, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**









**ములుగు జిల్లా సెప్టెంబర్17(మీడియా టుడే)** తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 మహోన్నత ఘట్టమని, నాటి పోరాట స్ఫూర్తి ప్రజాపాలనకు మార్గదర్శకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సెప్టెంబర్ 17వ తేదీకి భారతదేశ, తెలంగాణ చరిత్రలో విశిష్టమైన స్థానం ఉందన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని తెలిపారు. నిరంకుశ పాలనతోపాటు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువత ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయి ఉందన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని చాటిన ఈ చారిత్రక సందర్భాన్ని ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం, మహిళల ఆర్థికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సాగునీటి సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు.ములుగు జిల్లాలో మొదటి విడతలో 5,201 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 4,979 ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేసి, 1,850 ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల ఇండ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గుడిసెలు లేని ములుగు జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి జిల్లాలో 2 కోట్ల 33 లక్షల 89 వేల 601 మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా రూ.172 కోట్ల 6 లక్షలు ఆదా చేసుకున్నారని వివరించారు. మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.జిల్లాలో జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి ప్రస్థానంలో ఘట్టమ్మ వద్ద నిర్మించిన పైలాన్ ప్రాజెక్ట్ కలికితురాయిగా నిలిచిందన్నారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట సులభంగా లభిస్తున్నాయని తెలిపారు.ఏజెన్సీ, మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి వెల్లడించారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడంతోపాటు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ స్ఫూర్తితో అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ, రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వయోవృద్ధులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సున్నా ఎకరాల నుండి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కేసీఆర్

**ఎన్నికల అఫిడవిట్ తో అడ్డంగా దొరికిన కల్వకుంట్ల ముఠా**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 17:** తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్ సభ ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపిన కేసీఆర్ గారికి, ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయి..?.తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న పదేండ్లలో కేసీఆర్ గారికి భూములు భారీగా పెరిగిన విషయం, స్వయంగా కేసీఆర్ గారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌ల ద్వారా స్పష్టమవుతుంది.బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులే మిగిలాయి, కానీ కేసీఆర్ కుటుంబానికి లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయి..? ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా..! ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద లక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకున్న కల్వకుంట్ల కుటుంబం..పుట్టుకతోనే కేసీఆర్ గారికి వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న డ్రామారావు, ఎన్నికల అఫిడవిట్ లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెప్తున్నారా...?

# హమారా ప్రసాదును అరెస్ట్ చేయాలి

**కల్పిత నాయకుడు అన్న బుక్కును బ్యాండ్ చేయాలి.**

**ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ.**



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 17):** హమారా ప్రసాదం వెంటనే అరెస్టు చేయాలని కల్పిత నాయకుడు ఆయన వ్రాస్తున్న బుక్కును వెంటనే బ్యాన్ చేయాలని ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు పోవాలని,ప్రతి ఒక్కరూ కుల, మత భేదాలు లేకుండా సమానంగా జీవనం కొనసాగాలని,కులరహిత అందరికీ విద్య ఉండాలని కులరహిత అందరికీ ఆరోగ్యం అందాలని వారి వారి వెనకబడిన కులాలకు రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని, ఆయన రాజ్యాంగాన్ని రాశారు కాబట్టి ఈరోజు మనం స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని అలాంటి గొప్ప నాయకున్ని కల్పిత నాయకుడని, వర్ణించిన హమారా ప్రసాదను వెంటనే అరెస్టు చేసి అతను రాస్తున్న కల్పిత బుక్కు బ్యాండ్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఒక ప్రకటనలో కోరారు.

# బోదులబండపాఠశాలలోమండలస్థాయిగేమ్స్ ప్రారంభించిన తాసిల్దార్ రాంప్రసాద్




**నేలకొండపల్లి సెప్టెంబర్ 17 మీడియాటుడే ప్రతినిధి** నేలకొండపల్లి మండల పరిధిలోని బోదులబండ ప్రభుత్వ పాఠశాలలో గురువారం నేలకొండపల్లి మండల తహసిల్దార్ రాంప్రసాద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీలను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య. నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు. బోదులబండ గ్రామ పంచాయితీసర్పంచ్ కట్టెకోల నాగార్జున్. రెండు రోజులు జరిగే గేమ్స్ మొదటి రోజు బాలికలు రెండో రోజు బాలురు నిర్వహిస్తారుగేమ్స్ కబడ్డీ వాలీబాల్ కోకో నిర్వహిస్తున్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వివిధ పాఠశాల పీఈటీలు ఉపాధ్యాయులు లక్ష్మణరావు. పెందుర్తి మధుసూదన్ రావు మెమోరియల్పుంచి ప్రసాద్.ప్రగతి.తదితరఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి 22 కోట్ల 50 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా సెప్టెంబర్17(మీడియా టుడే)** మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లాలోని 265 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన 22 కోట్ల 50 లక్షల రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి అనసూయ సీతక్క మహిళా సంఘాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు ఒక్కో స్వయం సహాయక సంఘానికి 20 లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచినట్లు మంత్రి వెల్లడించారు. మహిళలు స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులు, తమ నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి కార్యక్రమాలను చేపట్టి ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ, ఆర్థిక సహకారం, ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతరం వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇప్ప పువ్వు లడ్డు స్టాల్ ను మంత్రి అనసూయ సీతక్క పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, అదనపు ఎస్పీ, ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా రెవెన్యూ అధికారి, మున్సిపాల్ వైస్ చైర్మన్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, ఏ పీ డి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సంఘ సహాయకులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులుఅధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించిన బీజేపీ నాయకులు**



**ములుగు జిల్లా ఏటూరునాగారం, సెప్టెంబర్ 17(మీడియా టుడే)** ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎర్రల్ల ఎల్లయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తూ దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆయన పాలనలో మేక్ ఇన్ ఇండియా, ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం అగ్రదేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పలక గంగ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు, బుల్లె శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇర్సవడ్ల జగదీష్, యువ మోర్చా మండల అధ్యక్షులు బోడరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పలక శ్రీను, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఆత్కూరి ప్రేమలత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలసంక్షేమమేధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం

**కూసుమంచిక్యాంపుకార్యాలయంలోనివాసస్థలాలపట్టాలు,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**రాష్ట్రమంత్రిపొంగులేటిశ్రీనివాస్ రెడ్డి**



**నేలకొండపల్లి సెప్టెంబర్17 మీడియా టుడే ప్రతినిధి** ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులనుమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.173 మంది లబ్ధిదారులకు రూ. 50.86 లక్షలవిలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లెపల్లి గ్రామంలో16మంది లబ్ధిదారులకురెండుపడక గదుల ఇళ్లు, మునిగేపల్లి గ్రామంలో 12మందికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ని మంత్రి చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగాముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ,ఇచ్చిన ప్రతి మాటనునిలబెట ్టకుంటున్నామని స్పష్టం చేశారు.రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు.వైద్యాన్నే కాకుండా పేద పిల్లలకు ప్రైవేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ రంగంలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడత కింద 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం రూ. 1,100 కోట్లు వెచ్చించిందని, ప్రజాధనం వృథా కాకుండా పేదలకు ఇళ్లనుఅందుబాటులోకితెచ్చమని తెలిపారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో పేదల కోసం సేకరించి, ఆ తర్వాత ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఆక్రమణల నుంచి విడిపించిన స్థలాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుం టుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని మంత్రితెలిపారు అంతకుముందుమంత్రి తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లి లో రూ. 220 లక్షల వ్యయంతో మెడిదేపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి బీరోల్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 17):**
అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఉ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తీరును ఆయన వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా అడపాల గోపాల్ రెడ్డి

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 17):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడపాల గోపాల్ రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది గోపాల్ రెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అనుచరుడుగా ఉన్నారు. ఆయన నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, తమ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ




**హాలియా టౌన్, నల్గొండ జిల్లా, మీడియా టుడే నల్లగొండ బ్యూరో**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియా మున్సిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్ర రెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారత జాతీయ గీతం మరియు తెలంగాణ రాష్ట్ర గేయం ఆలపించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ గారు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్ సలహాదారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులను స్మరించుకున్న అంబేద్కర్ యువజన సంఘం నేతలు.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 17):**
అచ్చంపేట పట్టణంలోని బస్టాండ్ దగ్గర అమరవీరుల స్థూపానికి అంబేద్కర్ యువజన సంఘం నేతలు అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంకుశ ఫ్యూడల్ పాలనకు, వెట్టిచాకిరీకి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ పల్లెల్లో ఎగిసిన రైతాంగ తిరుగుబాటు చరిత్రలో చెరగని ముద్ర వేసింది. భూమి, భుక్తి, వెట్టి విముక్తి కోసం సాగిన ఆ పోరాటం భూస్వామ్య ఆధిపత్యాన్ని సవాలు చేసి, పీడిత ప్రజలను కులమత భేదాలకు అతీతంగా ఐక్యం చేసింది. దొరలు పోయారని , పెట్టుబడిదారులు వచ్చారు. వెట్టిచాకిరీ స్థానంలో అసంఘటిత కార్మికుల చెమట దోపిడీ వచ్చింది. భూదోపిడీ స్థానంలో కార్పొరేట్ భూదోపిడీ వచ్చిందని .తెలంగాణ సాయుధ పోరాట దినాన్ని నిజంగా స్మరించడం అంటే గతాన్ని కీర్తించడం. ఆ పోరాటం లేవనెత్తిన ప్రజాస్వామిక,సమానత్వ,విముక్తి నేటి తరానికి అందించి, భవిష్యత్ సమాజ నిర్మాణంపై స్పష్టమైన దృక్పథంతో ముందుకు సాగడం. చరిత్రను జ్ఞాపకంగా కాకుండా ప్రజల విముక్తి ఆకాంక్షలకు మార్గదర్శకంగా మలచినప్పుడే ఆ పోరాట వారసత్వాని అందించిన వాళ్ళమవుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయమోహన్, రాష్ట్ర నాయకులు జక్క బాలకిష్టయ్య, తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ టీజేఏసీ శ్రీనివాస్,టీపీఫ్ నేత నగేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్ని ప్రసాదిస్తారు

**విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే గురువులే సమాజ నిర్మాతలు.**

**మార్కులతో విద్యార్థుల జీవితాలను ముడిపెట్టకుండా.. వారి ప్రతిభను ప్రోత్సహించాలి.**

**చదువుతోపాటు సంస్కారం, శ్రమ విలువ, సమాజం పట్ల అవగాహన నేర్పాలి.**

**పాఠశాలలు, వసతి గృహాల సమస్యల పరిష్కారానికి త్వరలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా సెప్టెంబర్17(మీడియా టుడే)** తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, గురువులు వారికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన జీవితాన్ని ప్రసాదిస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాల యంలో గురుపూజోత్సవం, 2026 సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి అత్యంత గౌరవప్రదమైన స్థానం ఉందన్నారు. ఒక ఉపాధ్యాయుడు తీర్చిదిద్దితేనే విద్యార్థులు కలెక్టర్లు, ఎస్పీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు, శాస్త్రవేత్తలుగా ఎదగగలుగుతారని తెలిపారు. జీవితంలో ఆకాశమే హద్దుగా ఎదిగిన ప్రతి వ్యక్తి విజయం వెనుక గురువు బోధన, మార్గదర్శనం తప్పనిసరిగా ఉంటాయని పేర్కొన్నారు. గురువును మించిన శిష్యుడు ఎదగవచ్చేమోగానీ, గురువుకు సమాజంలో ఉన్న గౌరవాన్ని, మర్యాదను, చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ అభిరుచులను బలవంతంగా రుద్దకుండా, వారిలోని ఆసక్తి, సృజనాత్మకత, ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. మార్కులతో విద్యార్థుల జీవితాలను ముడిపెట్టి వారిపై అనవసరమైన ఒత్తిడి తీసుకురావద్దన్నారు. విద్యార్థులు ఏ రంగంపై ఆసక్తి చూపుతున్నారో గుర్తించి, ఆ రంగంలోనే ఉన్నతంగా రాణించేలా సరైన మార్గనిర్దేశం చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనలను అర్థం చేసుకొని, వారికి నచ్చిన మార్గంలో ముందుకు నడిపిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు .పరీక్షల్లో వంద మార్కులు సాధించడమే విద్యకు పరమార్థం కాదని, చదువుతోపాటు సంస్కారం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను నేర్పినప్పుడే విద్యకు సంపూర్ణత చేకూరుతుందని మంత్రి తెలిపారు. గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, ఎదుటివారికి చేతులు జోడించి నమస్కరించడం మన సంస్కారమనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. శ్రమను గౌరవించడం, సొంత పనులు చేసుకోవడం, సమాజానికి తమ వంతు సేవ చేయడం వంటి లక్షణాలను చిన్నతనం నుంచే అలవర్చాలని సూచించారు. ప్రతి రోజూ పాఠ్యాంశాలతోపాటు ఒక మంచి మాటను, కొత్త విషయాన్ని విద్యార్థులకు బోధిస్తే, అది వారి మనసుల్లో నిలిచిపోయి జీవితాంతం వారికి మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు.' 'మెదడుకు మేత ఉండాలి శరీరానికి శ్రమ ఉండాలి" అనే భావనతో విద్యార్థులను మానసికంగా దృఢంగా, శారీరకంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని మంత్రి అన్నారు. విద్యార్థులతో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వ్యవసాయం, కూరగాయల సాగు, ప్రకృతి, గ్రామీణ జీవన విధానాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నపాటి సమస్యలకే కుంగిపోకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని వారిలో పెంపొందించాలన్నారు. విద్యార్థులను సున్నితంగా పెంచకుండా చదువు, క్రీడలు, శారీరక శ్రమలో భాగస్వాములను చేయాలని తెలిపారు .జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేందుకు త్వరలో టోల్ ఫ్రీ నంబర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలు, మండలాలు, జిల్లా విద్యాభివృద్ధికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలు, సూచనలను ఉపాధ్యాయులు జిల్లా యంత్రాంగంతో పంచుకోవాలని కోరారు. ఉత్తమ ఆలోచనలను స్వాగతించాలని, అమలుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల కోసం సుమారు 250 మందికి ఉచిత శిక్షణ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రైవేటు శిక్షణ కేంద్రాలకు వెళ్లలేని యువతకు జిల్లాలోనే మెరు...

# స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాలు.**

**ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**




**ములుగు జిల్లా సెప్టెంబర్17(మీడియా టుడే)** స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి 'స్వచ్ఛతా హి సేవ--2026' ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రచార పోస్టర్, బ్యానర్‌ను ఆవిష్కరించి , ప్రత్యేక సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వరకు జిల్లావ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలందరినీ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం పారిశుధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా భాగస్వామి కావాలని అన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, న్యాయస్థానాల ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఇంటిలో ఉత్పత్తయ్యే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను వేరు చేయడం, ఇంటివద్దనే సేంద్రియ ఎరువు తయారు చేసుకోవడం, గ్రామ పంచాయతీల్లోని చెత్త వేర్పాటు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మార్పు విద్యార్థుల నుంచే ప్రారంభమవుతుందనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో పాఠశాలల్లో పరిశుభ్రత, చెత్త వేర్పాటు విధానాలపై అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో గ్రామాల్లో చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు, పారిశుధ్య నిర్వహణకు నోచుకోనిప్రదేశాలనుగుర్తించిశుభ్రంచేయాల సూచించారు. ఎప్టెంబర్ 21, 22 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, సామూహిక మరుగుదొడ్లు, ప్రార్థనా స్థలాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అవగాహన, ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని మంత్రి కోరారు. వాటికి ప్రత్యామ్నాయంగా జనపనార, వస్త్ర సంచులను వినియోగించాలని సూచించారు. సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ఇంటివద్ద సేంద్రియ ఎరువు తయారీ, చెత్త వేర్పాటు, వర్మీ కంపోస్టు తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వినాయక మండపాల వద్ద ఉత్పత్తయ్యే పూలు, ఆకులు తదితర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి వర్మీ కంపోస్టు తయారీకి వినియోగించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా చెత్త ఉత్పత్తిని సాధ్యమైనంతగా తగ్గించి, వ్యర్థ రహిత వేడుకలు నిర్వహించేలా నిర్వాహకులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు రూపొందించిన రోజువారీ కార్యాచరణ ప్రకారం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ˇజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, యువత, విద్యా ర్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేస్తూ 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్లు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో, మున్సిపల్ వైస్ చైర్మన్, డి ఆర్ డి ఓ రవీందర్, ఎస్బిఎం డిస్టిక్ కోఆర్డినేటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిఆర్ఎస్ నాయకులు



**తిరుమలగిరిడ సాగర్ మండలం,నల్లగొండ జిల్లా మీడియా టుడే నల్లగొండ బ్యూరో**
తిరుమలగిరి సాగర్ మండలం తునికి నూతల తండా గ్రామ పంచాయతీలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి టిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి సాగర్ మండలం రమావత్ బిచ్చు ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆశాజ్యోతి కిరణం తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ తండాలను, గూడాలను, గ్రామ పంచాయతీలో చేసి ప్రతి గిరిజన కుటుంబంలో వెలుగును నింపిన ఘనత ఏకైక ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. నాడు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, కల్యాణ లక్ష్మి, రైతు భీమా, రైతు బంధు, దళిత బంధు, బీసీ బందు, కెసిఆర్ కిట్టు అనేక రకాల సంక్షేమ పథకాలను అందని కుటుంబాలు లేవని అన్నారు. ప్రతి గ్రామంలో హనుమాన్ టెంపుల్ లేని ఊరు లేదు కేసిఆర్ ఇచ్చిన పథకాలు అందని గ్రామాలు లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రమావత్ బిచ్చు, ఉపసర్పంచ్ రమావత్ రూపలా, రమావత్ బగ్గు, మాజీ ఎంపీటీసీ సర్దార్ కుర్ర హనుమం, మాజీ సర్పంచ్ హనుమంతు, హనుమంతు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం మతాల మధ్య కొట్లాట కాదు: గుండెబోయిన చంద్రయ్య




**ములుగు సెప్టెంబర్ 17 ( మీడియా టుడే):** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని ఎంసీపీఐ(యూ) ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మల్లంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జంగిలి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ 1946 నుంచి 1951 వరకు సాగిన తెలంగాణ సాయుధ పోరాటం వెనుక భూస్వాములు, జాగీర్దారుల దోపిడీ, వెట్టిచాకిరీ, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం ప్రధానంగా ఉందన్నారు. చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి పోరాట యోధుల త్యాగాలను ఆయన గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేవలం హిందూ--ముస్లిం ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను పక్కదారి పట్టించడమేనని అన్నారు. సెప్టెంబర్ 17కు సంబంధించి రాష్ట్రంలో భిన్నమైన చారిత్రక, రాజకీయ వివరణలు ఉన్నప్పటికీ, పోరాటంలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమాలను కూడా గుర్తించాలని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జంగిలి సుధాకర్, సంఘని రాజన్న, మాదాసు ఆదిరెడ్డి, కోట సాంబయ్య, ఆరేపల్లి సదయ్య, సారా సాంబయ్య, బోయిని సాంబయ్య, అయితే సూరయ్య, మాతంగి కుమారస్వామి, వేముల శ్రీనాథ్, వడ్లూరి వెంకన్న, బొమ్మిడి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎర్రకుంటలో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

## ఎస్ఐ . ఉపేంద్ర చారి

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 17**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం స్థానిక ఎస్ఐ ఉపేంద్ర చారి , స్థానిక మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎం రాజు పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లపై వారు అధికారులతో చర్చించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిమజ్జన మార్గంలో వీధి దీపాల ఏర్పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు యువజన సంఘాలను , భక్తులను సహకరించాలని ఎస్ఐ కోరారు ఈ పరిశీలనలో ఎ ఎస్ఐ రాజయ్య ,ఇల్లంతకుంట గ్రామ వార్డు సభ్యులు యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన రఘు, పాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి శివ, నాయకులు కొట్టే వెంకన్న,



విద్యుత్ సిబ్బంది తిరుపతి, సంజీవ్ రెడ్డి,యువజన సంఘాల నాయకులు కునబోయిన సుధాకర్, ఒగ్గు మధు, నమ్ము, యాస నిఖిల్, గోల్కొండ నాగరాజు, నార్ల సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# మల్లంపల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ ల్యాద శ్యామరావు




**జేడీ మల్లంపల్లి సెప్టెంబర్ 17**
**( మీడియా టుడే )**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు.తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఉన్న ప్రత్యేక ప్రాధాన్యతను స్మరించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య పాలన,ప్రజల భాగస్వామ్యం ,జాతీయ సమైక్యత,రాజ్యాంగ విలువలను గుర్తుచేసుకోవడం ప్రజాపాలన దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడడం,ప్రజల సమస్యలను పరిష్కరించడం,గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై ఈ సందర్భంగా అవగాహనకల్పించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు ,ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం, పారదర్శకమైన పాలన అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంకం సురేష్ ముదిరాజ్,గ్రామపంచాయతీ సిబ్బంది ,ప్రజాప్రతి నిధులు,గ్రామ పెద్దలు,యువత ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో సేవా సంకల్ప్ అభియాన్‌లో సేవా కార్యక్రమాలు

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**ములుగు, సెప్టెంబర్ 17( మీడియా టుడే ):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ములుగులో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ పార్క్‌లోని మున్సిపల్ అతిథి గృహంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు హాజరై చీరలు అందజేశారు. మాజీ ఎంపీలు అజ్మీరా సీతారాం నాయక్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో ప్రజాసేవ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సామాజిక సేవలకు సంబంధించిన పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, రాష్ట్ర, మండల



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల బంధువుల రోదనలతో మిన్నంటిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం

**మృత్యాలకు పోస్టుమార్టం పూర్తి బంధువులకు అప్పగింత**

**తమకు న్యాయం చేయాలని డిమాండ్ - హాస్టల్ వార్డెన్ అరెస్ట్**

**ప్రభుత్వ ఆసుపత్రి వద్ద భారీగా పోలీసు బందోబస్త**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే,**
**సెప్టెంబర్ 17 :**

పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ మృతుల బంధువుల రోదనలు మిన్నంటాయి. కనిపించిన ప్రతి ఒక్కరిని తమ కుమారుని తెచ్చి ఇవ్వండి నాయనా అంటూ విలపించారు. తమ పిల్లలను చూపించాలని బంధువులు బోరున విలపించారు. అక్కడున్న ప్రతి ఒక్కరి కంట కన్నీరు కనిపించింది. పటాన్ చెరు మండల పరిధిలోని పెద్ద కంచర్ల గ్రామంలో నేరేడు కుంట చెరువులో వినాయక నిమజ్జనం చేస్తున్న సమయంలో ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నీటిలో మృతి చెందిన విద్యార్థులు ఉదయ్ కిరణ్ (17), నరసింహారాజు(22), శ్యాం కుమార్(17), సుమంత్ రెడ్డి(17), సిద్ధార్థ్ (18), గణేష్(18)ల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో మృతుల బంధువులు తమ అనుమతి లేకుండా పోస్టుమార్టం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తమ విద్యార్థుల మృతి కారణమైన వసతిగృహం నిర్వాహకులను తమకు అప్పగించాలని ఆసుపత్రి వద్ద మృతుల బంధువులు డిమాండ్ చేశారు. తమ అనుమతి లేకుండా పోస్టుమార్టం నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నంత చదువు నువ్వు చదివి ఉద్యోగాలు చేసి తమకు తమను పోషిస్తారని కలలు కన్నా మని తల్లిదండ్రులు వినిపించారు. తాము కన్న కలలన్నీ కన్నీళ్లుగా మిగిలిపోయాయి రోదించారు. పోస్టుమార్టం అనంతరం విద్యార్థుల మృతదేయాలను వారి బంధ ువులకు అప్పగించారు. పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో పటాన్ చెరు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సమీక్ష చేశారు.

**శిరీష మెమోరియల్ ట్రస్ట్ హాస్టల్ వార్డెన్ అరెస్ట్**




శిరీష మెమోరియల్ ట్రస్ట్ హాస్టల్ వార్డెన్ వారణాసి జయప్రకాశ్ రావు ను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు సైబరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. జయప్రకాష్ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు విద్యార్థులు మృతి చెందినట్లు తమ దర్యాప్తులో తేలింది అన్నారు. ఈ మేరకు జయప్రకాష్ ను అరెస్టు చేసినట్లు వివరించారు.

# ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన ఆర్టీసీ డిఎం.

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 17):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో కార్మికులు జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ వ్యతిరేకంగా పోరాడి ఎందరో అమరులయ్యారని హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు. నేటి సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని అన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 17):**




అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఛ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తీరును ఆయన వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో జెండా ఆవిష్కరణ





**మల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 ( మీడియా టుడే )**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్ గ్రామపంచాయతీలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల మల్లేష్ మాట్లాడుతూ ప్రజాపాలన స్ఫూర్తితో గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఉపసర్పంచ్ గుగులోత్ అరుణ, వార్డు సభ్యులు ఇమ్మడి సమ్మయ్య, తోట ఉమా, ఆకుల రమేష్, ఎర్రం సంధ్య, బిలావత్ రమేష్, బిలావత్ అనుష, అజ్మీర శంకర్, పూర్వా ఉపాధ్యాయులు శ్రీనివాస్, అఖిల్, అంగన్వాడీ టీచర్ ఉమారాణి, ఖీూ వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనదినోత్సవంసందర్భంగా జాతీ యపతాకాన్నిఆవిష్కరించిన ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి

**నేలకొండపల్లి సెప్టెంబర్ 17**
**మీడియా టుడే ప్రతినిధి**



తెలంగాణరాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగానిర్వహించారు.జాతీయ పతాకాన్ని నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి పతాకాన్నిఆవిష్కరించారు .అనంతరంజాతీయగీతం తెలంగాణ రాష్ట్ర గేయం ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ .హెడ్కానిస్టేబుల్. సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# 5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పోలీసు అధికారులు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 17**




మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్‌స్టేషన్‌లో అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం అర్ధరాత్రి దాడులు నిర్వహిం చారు. నిర్వహించిన ట్రాప్‌లో ఎస్ఐ జ్ఞానేం దర్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనే యులు లంచం కేసులో పట్టుబడ్డారు. పీడీఎస్ బియ్యం కేసుకు సంబంధించి బాధితుడికి స్టేషన్ బెయిల్ ఇప్పించడం తో పాటు భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూసేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడి తో ఎస్సై, సీఐ కలిసి రూ"8.35 లక్షలకు ఒప్పందం కుదుర్చుకునట్లు సమాచారం. ఈ నెల 2 న బాధితుడీ నుండి 3.50 లక్షల రూపా యలు తీసుకున్నట్లు తెలిసింది, మిగతా డబ్బుల కోసం పోలీస్ అధికారుల వేధింపులు భరించలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు పక్క సమాచారం ప్రకారం...మిగతా 5 లక్షలు తీసుకునేం దుకు గురువారం రాత్రి 12 గంటల ప్రాంతంలో కీసర పెద్ద చెరువు వద్దకు వచ్చిన ఎస్సై, సీఐ ని,ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నా రు. కీసర పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు తనిఖీ లు చేపట్టారు. వీటితో పాటు పోలీస్ అధికారుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్ - హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**రాజన్న సిరిసిల్ల స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 17**

ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విచ్చేసిన అందరికీ స్వాగతం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పనుల ప్రణాళికలు రూపొందించడంలో ప్రజలను భాగస్వామ్యులు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో మార్చి 6వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది. శరవేగంగా రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీకి ఇప్పటిదాకా 390 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. మూలవాగుపై ఉన్న బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు 47 కోట్ల 86 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు 111 కోట్ల 25 లక్షలతో చేపట్టగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 99 కోట్ల 40 లక్షల రూపాయలను అదనంగా మంజూరు చేసింది. 12 కోట్ల రూపాయలతో చేపట్టిన గుడి చెరువు బండ్ పార్కును ఇటీవలే ప్రారంభించుకోవడం జరిగింది. 40 అడుగుల ఆది శివుని విగ్రహం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతుంది. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. గుడి చెరువులో బోటింగ్ కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు కాగా, టెండర్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నాంపెల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సహకారంతో ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. రాజన్న ఆలయ గోశాల నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల భూమి కేటాయించడం జరిగింది. భీమేశ్వర స్వామి ఆలయం 6 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేయించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి :మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకుఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 1 వేయి 563 సంఘాలకు 187కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వడం జరిగింది. స్త్రీనిధి ద్వారా ఇప్పటిదాకా రూ.20 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. చేయూత పింఛన్ల ద్వారా జిల్లాలో 1 లక్షా 13 వేల 375 మంది పించన్ దారులకు ప్రతి నెలా రూ.24 కోట్ల 40 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు 41 కోట్ల స్త్రీనిధి రుణాలతో 1 వేయి 984 యూనిట్లను గ్రౌండింగ్ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లోని విద్యార్థులకు ఇప్పటివరకు 50 వేల 745 యూనిఫాంలు కుట్టించి అందజేయడం జరిగింది.జిల్లా కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి జిల్లా సమాఖ్య భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది.వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతి నిండా పని :జిల్లాలోని వస్త్ర పరిశ్రమ కార్మికులు, అనుబంధ రంగాల కార్మికులకు ప్రజా ప్రభుత్వం చేతి నిండా పని కల్పించడంతో పాటు భరోసా కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతుంది. రాష్ట్రంలోని మహిళలకు కానుకగా పంపిణీ చేసేందుకు 6 కోట్ల 86 లక్షల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రోత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు 2025లో కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రోత్పత్తి ఆర్డర్ మొదటి విడతగా 4 కోట్ల 70 లక్షల మీటర్ల ఆర్డర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 133 మ్యాక్స్ సంఘాలకు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 6 వేల మంది కార్మికులకు ఉపాధి కలుగుతుంది. స్కూల్ యూనిఫాం కోసం 30 లక్షల 31 వేల మీటర్ల వస్త్రాన్ని మ్యాక్స్ సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది.నేతన్నకు పొదుపు పథకం కింద జిల్లాలోని 4 వేల 963 మంది మరమగ్గాల కార్మికులకు 12 కోట్ల 40 లక్షల రూపాయలను ప్రభుత్వ వాటా కింద విడుదల చేయడం జరిగింది. జిల్లాలోని 5 వేల 534 మరమగ్గాల, అనుబంధ రంగాల కార్మికులకు ప్రతి నెలా వాటా జమచేయడం జరుగుతుంది. ఇందులో 214 చేనేత, అనుబంధ కార్మికులను నమోదు చేయడం జరిగింది. దీనికి గానూ ప్రభుత్వ వాటా కింద 2 కోట్ల 98 లక్షల రూపాయలను ప్రతి నెలా జమ చేయడం జరుగుతుంది. వేములవాడలో 50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన యారన్ డిపో ద్వారా 90 శాతం క్రెడిట్ పై నూలును ఇవ్వడం జరుగుతుంది. నేతన్న భద్రత పథకం కింద 5 వేల 864 మంది మరమగ్గాల కార్మికులు, 214 మంది చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. ఇప్పటివరకు అకాల మరణం చెందిన మరమగ్గాల, చేనేత రంగాలకు సంబంధించిన 132 మంది కార్మిక కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున 6 కోట్ల 60 లక్షల రూపాయలను అందజేయడం జరిగింది.చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహం కింద జియో ట్యాగ్ అయిన మగ్గాల నుంచి నిర్దిష్ట ఉత్పత్తి ప్రమాణాల ఆధారంగా మొదటి మూడు నెలల్లో 109 మంది చేనేత కార్మికులు 4 వేల 500 చొప్పున, 105 మంది అనుబంధ కార్మికులు పదిహేను వందల రూపాయల చొప్పున మొత్తం 6 లక్షల 48 వేల రూపాయల ప్రయోజనం పొందారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు జంక్షన్ వద్ద 3 కోట్ల 10 లక్షల రూపాయలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వైభవాన్ని చాటేలా వస్త్ర తయారీలో వివిధ దశలు వివరిస్తూ.. ప్రతిమలు, జోటా నమూనాతో చేపట్టిన జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించుకోవడం జరిగింది.

**పేదల ఆహార భద్రతకు భరోసా:** పీడీఎస్ వ్యవస్థ పేదల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం సన్న బియ్యంపంపిణీని విజయవంతంగా కొనసాగిస్తున్నది. 5 లక్షల 77 వేల 547 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది నూతన రేషన్ కార్డులు: జిల్లాలో కొత్తగా 24 వేల 643 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 1 లక్ష 95 వేల 915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెలా 3 వేల 737 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం లబ్దిదారులకు అందించడం జరుగుతున్నది.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 58 కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 11 కోట్ల 51 లక్షల రూపాయల సబ్సిడీ సొమ్ము జమ చేయడం జరిగింది.రైతు రుణమాఫీ: రైతు భరోసా కింద ఈ వానాకాలం సీజన్లో 1 లక్ష 27 వేల 884 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.149 కోట్ల 32 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది.46 వేల 492 మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున 370 కోట్ల 75లక్షల రుణ మాఫీ చేశాము. ప్రకృతి వ్యవసాయం కింద 2 వేల మంది రైతులను ఎంపిక చేసుకొని జిల్లాలోని 16 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం చేయించడం జరుగుతున్నది. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 3 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. వేములవాడలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం తాత్కాలికంగా ప్రారంభించి, రైతులకు సేవలు అందించడం జరుగుతుంది. అలాగే శాశ్వత భవన నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది.నీటి పారుదల.. పనుల్లో పురోగతి: జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, ఇతర నీటి పారుదల పనులు పురోగతిలో ఉన్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ-2 ఫేజ్-1 లో రుద్రంగి చెరువు (కలికోట సూరమ్మ చెరువు) అలాగే మర్రిపల్లి చెరువుల యొక్క నీటి నిల్వ సామర్థ్యం పెంచే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రుద్రంగి చెరువు అలుగు పనులు పూర్తయ్యాయి. మట్టికట్ట, తూముల పనులు అలాగే మర్రిపల్లి చెరువు కట్ట పనులు అభివృద్ధి దశలో ఉన్నాయి. కెనాల్ నెట్వర్క్ ప్యాకేజ్-2 కలికోట సూరమ్మ చెరువు క్రింద 43 వేల 100 ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల సర్వే పూర్తి కాగా, భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నాయి. దీని ద్వారా జిల్లాలోని 4 వేల 200 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. కెనాల్ నెట్వర్క్ ప్యాకేజ్-3 కింద జిల్లాలో 18 వేల 292 ఎకరాలకు సాగునీరు అందుతుంది. గ్రామీణ వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా "ప్రగతి ప్రణాళిక" కింద సుమారు 100 చెరువులలో పూడిక తొలగింపు పూర్తయింది.ఇందిరమ్మ ఇండ్లు:అర్హులైన వారిసొంతింటి కలనుఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సాకారం చేయడం జరుగుతుంది. జిల్లాలో 7 వేల 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు 3 వేల 797 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మిగితావి వివిధ దశల్లో ఉన్నాయి.ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకుంటున్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆర్థిక సహాయం జమ చేస్తున్నది. ప్రతి మండల కేంద్రంలో లబ్ధిదారుల అవగాహన కొరకు నమూనా గృహాలు ఒక్కొటి 400 చదరపు అడుగుల్లో 5 లక్షల రూపాయలతో జిల్లాలో మొత్తం 11 గృహాలు కూడా పూర్తి అయ్యాయి.మహాలక్ష్మీ పథకం:జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 184 కోట్ల 85లక్షల రూపాయల విలువైన 457 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.విధి నిర్వహణతో పాటు, వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. గృహజ్యోతి పథకం: ఈ పథకం ద్వారా మార్చి 2024 నుంచి 28 లక్షల 79 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 113 కోట్ల లబ్ది చేకూర్చాము. ఈ ఏడాది 1 వేయి 838 కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందించాము. 4 వేల 448 పవర్ లూమ్ లబ్దిదారులు సబ్సిడీ ప్రయోజనం పొందుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లవిద్యుత్ లైన్ల మార్పిడి కింద ఇప్పటివరకు 36 పనులు పూర్తి చేశాము.వైద్యారోగ్య శాఖ : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 1వేయి 948 ప్రసవాలు చేయడం జరిగింది.ఆరోగ్యశ్రీ కింద 4 వేల 692 మంది రోగులురూ.14 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది. ఆధునిక పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం:ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం ఆధునిక పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అలాగే సిరిసిల్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోనరావుపేట లోని మోడల్ స్కూల్ ను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా ఎంపిక చేయడం జరిగింది. వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మూడపల్లిలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. పనులు పురోగతిలో ఉన్నాయి. పరిశ్రమల అవసరాలు తీర్చేలా.. ఉపాధికి ఊతమిచ్చేలా..ప్రస్తుత మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా యువతకు నూతన టెక్నాలజీ, ఆధునిక యంత్రాలు, ఏఐ, తదితర అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇస్తూ వివిధ రంగాల్లో స్థిరపడేందుకు అలాగే పరిశ్రమల అవసరాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) లను ఏర్పాటు చేస్తుంది. వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో 45 కోట్ల 15 లక్షల రూపాయలతో ఏటీసీ నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేశాం. ప్రస్తుతం తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో తాత్కాలికంగా ఏటీసీ కేంద్రాన్ని నిర్వహిస్తూ యువతకు ఐదు విభాగాల్లో శిక్షణ అందించడం జరుగుతుంది. శిక్షణ పూర్తిచేసుకున్న యువతకు స్థానికంగానే కాకుండా విదేశాలలో శిక్షణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (టామ్ కామ్) ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది.సంక్షేమ శాఖ:రాష్ట్రీయ వయోశ్రీ యోజన ద్వారా జిల్లాలోని 3 వేల 521 మంది సీనియర్ సిటిజన్లకు 2 కోట్ల 90 లక్షల రూపాయలతో 16 వేల 631 సహాయ ఉపకరణాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 16 అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన వారందరికీ అందిస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యులై ప్రజల వద్దకు తీసుకువెళ్లి విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, న్యాయ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. ఈ సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, పుల్లం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే వి బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రిజర్వేషన్ 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దే



**మల్లంపల్లి, సెప్టెంబర్ 17: ( మీడియా టుడే )**

గిరిజనులకు రిజర్వేషన్లు పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మల్లంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కలిసి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ గిరిజనులకు ఉన్న రిజర్వేషన్ ను 6 శాతం నుంచి 10 శాతానికి మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా, కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రజల పట్ల,ముఖ్యంగా రాష్ట్రంలోని గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.గిరిజనుల నాయకులుగా ఎదగాలనే ఉద్దేశంతో కేసీఆర్ హయాంలో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారని తెలిపారు.కేసీఆర్ పాలనలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.రోడ్లు,మంచినీటి సౌకర్యాలు లేని ప్రాంతాలను అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించారని,గిరిజన తండాల్లో నాయకత్వం కూడా అభివృద్ధి చెందిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి కార్యక్రమాలు కంటే కేసీఆర్‌ను విమర్శించడంపైనే ఎక్కువ దృష్టి ఉందని లక్ష్మణ్ బాబు ఆరోపించారు.గిరిజనులు,పేద ప్రజల కోసం కేసీఆర్ చేసిన కృషి ప్రజలకు తెలుసన్నా ఆయన,ములుగు జిల్లాలో గిరిజనులకు ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు,ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి, ఇంకా ఎంతమందికి ఇళ్లు నిర్మించి ఇస్తారో మంత్రి సీతక్క వెల్లడించాలని కోరారు.ప్రస్తుతం చెబుతున్న లెక్కల ప్రకారం ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం 30 నుంచి 40 శాతం కూడా పూర్తికాలేదని,కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజల్లో ఇప్పటికే గుర్తుండిపోయిందని,ప్రస్తుత ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదని విమర్శించారు.అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్, బీఆర్ఎస్‌పై అసత్యాలు మాట్లాడుతున్నారని లక్ష్మణ్ బాబు ఆరోపించారు.ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రైతులు, గిరిజనులు,మహిళలు ,ఉద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రైతులకు సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజకీయ ఉద్దేశాలతో వ్యవహరిస్తోందని,కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తే, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాజకీయం చేస్తూ ఆ నీటిని ఎత్తకుండా కేసీఆర్ పేరును చెడగొట్టాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం,సభ నుంచి సస్పెండ్ చేయడం ద్వారా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని,ఇప్పటికైనా డైవర్షన్ రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.కేసీఆర్ గిరిజనులు, పేద ప్రజల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడలో ప్రతిష్టాత్మక మెగా జాబ్ మేళా

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 17**
**(మీడియా టుడే)**



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్య పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కోదాడ పట్టణంలో ప్రతిష్టాత్మక మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం కావడంతో ఈసారి మరింత భారీ స్థాయిలో కోదాడలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మెగా జాబ్ మేళాలో ఫాక్స్‌కాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎల్అండ్‌టీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, దివీస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, హెటెరో, ఎంఎస్ఎన్ ల్యాబ్స్, ఎంఆర్ఎఫ్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫ్లిప్‌కార్ట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, పేటీఎం తదితర ప్రముఖ సంస్థలు పాల్గొంటాయని వెల్లడించారు. సుమారు 300 కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు (ఎస్‌ఎస్‌సి,ఇంటర్,ఐటిఐ,డిప్లొమా,బిటెక్/ఎంబిఏ) పోర్టల్ లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఇంటర్వ్యూ సమయం, స్లాట్ కేటాయిస్తామని, పరిమిత స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున అర్హులైన యువత వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**20 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం :**

జాబ్ మేళాకు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధి నుంచి 15 వేల నుంచి 20 వేల మంది వరకు నిరుద్యోగ యువత హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 12 వేలకుపైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని, అభ్యర్థుల అర్హత, ప్రతిభ ఆధారంగా 2 వేల నుంచి 3 వేల మందికి పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అభ్యర్థులు, కంపెనీల ప్రతినిధులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు హాజరై అభ్యర్థులు, కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి పాల్గొంటారని మంత్రి తెలిపారు.గ్రామీణ ప్రాంత యువతకు ఈ మెగా జాబ్ మేళా సువర్ణావకాశమని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే. నరసింహ, ఏఎంసీ చైర్మన్ వేణారెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీర శివాజీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (మీడియా టుడే)**

మిర్యాలగూడ పట్టణ ఒకటవ వార్డు రామచంద్రగూడెంలో వీర శివాజీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ గడ్డం దీపిక విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వయంగా తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ఏర్పాటు చేసిన మండపంలో స్వామి వారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.? పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఒకటవ వార్డు ఇంచార్జ్ పూనాటి లక్ష్మీనారాయణ, లక్ష్మీ, కమిటీ సభ్యులు సిహెచ్. శివశంకర్, ఎన్.రవికృష్ణ చారి, టి.సాయి కుమార్, ఎస్.భార్గవ్, సిహెచ్.రేవంత్, సిహెచ్ త్రిశాంత్, ఎన్.శివకృష్ణ చారి, సిహెచ్.సాయి, కే.అజయ్ కుమార్, సిహెచ్.అఖిల్, బి.ఆది, డి.వెంకట్, ఉదయ్, అరుణ్, డి.వినయ్, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో ఘనంగా విమోచన దినోత్సవం.. మోదీ జన్మదిన వేడుకలు

**యాచారం, సెప్టెంబర్ 17(మీడియా టుడే)**



తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచనలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా స్థానిక రామాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాండ్ర రవీందర్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, నడుకుడి కృష్ణ, నాయిని పాండురంగ రెడ్డి, విష్ణుమూర్తి పంతులు, ఏడల్లి సత్తయ్య, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి,బొడ్డు భాషయ్య, సాటు మల్లేష్,శ్రీనాథ్ గౌడ్, మేకం ఐలేష్, బన్నే శివ, మస్కు కుమార్, జపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజు.**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17(మీడియా టుడే):**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం కీలకమని అన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 17:రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో పెన్షన్ దరఖాస్తులు, పరిశీలన చేసి,చేయూత ఆప్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జనం పెల్లి సర్పంచ్ సరోజ,ఎంపీడీఓ ఆవుల రాములు, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (మీడియా టుడే)**

సృష్టికి మూలకర్త, దేవశిల్పి భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా, దేవశిల్పిగా భక్తులు కొలుస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇంజనీర్లు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, కార్మికులు, పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు, సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటారని చెప్పారు.పరిశ్రమలు, వర్క్‌షాప్‌లు, వివిధ సంస్థల్లో వినియోగించే యంత్రాలు, వాహనాలు, పనిముట్లను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం విశ్వకర్మ జయంతి సందర్భంగా పాటించే సంప్రదాయమని తెలిపారు. సాంకేతిక రంగం, చేతివృత్తులు, పారిశ్రామిక అభివృద్ధిలో విశ్వకర్మ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విశాల్ ధార, విశ్వబ్రాహ్మ విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి, సీనియర్ నాయకులు బండపల్లి పాండురంగాచారి, శ్రీపాద భాస్కరాచారి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, శ్యాంసుందర్, ఉపేంద్రచారి, మైసూర్ మదన్ కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుంది

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం, సెప్టెంబర్ 17(మీడియా టుడే)–:**

తెలంగాణలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు.నడిగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం గా పెట్టుకొని సామాజిక న్యాయ సాధనే ద్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తూ.అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా, పోలేబోయిన విజయ,గుండు మహేందర్ ప్రసాద్ ,కాసాని మాధవి మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు సవిత, కొండలమ్మ,శకుంతల,స్వర్ణ కుమారి,కవిత,ఆశా కార్యకర్తలు లక్ష్మీ,శ్రీలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,వివో



లావణ్య,లైన్ మెన్ వేణుగోపాల్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ వంశి,గ్రామస్తులు పాతకోట్ల శ్రీనివాస్, శ్రీరాముల శ్రీనివాస్,శ్రీరాముల ఈశ్వర్,పం చాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా పాలనకు ప్రధాన లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**

ప్రజా సంక్షేమం, ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన ప్రజా పాలన సాధ్యమవు తుందని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని గురు వారం సూర్యాపేట పురపాలక సంఘం కార్యాల యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనం తరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన పోలీస్ చర్య అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందని తెలిపారు.ఈ చారిత్రక పరిణామం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా పాలన సాగించడమే ప్రజా పాలన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సూర్యాపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్ద గలమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పురపాలక సంస్థ పనిచేస్తుందని నివేదిత అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్లు గుణగంటి హేమ, ధరావత్ విజయ, రాపర్తి భవాని, శ్రీనివాస్, గండూరి రమేష్, పోలగాని మాధవి, కృష్ణ, భూక్యా లక్ష్మి, వల్దాస్ (రెబల్) శ్రీను, మున్సిపల్ డీఈ ప్రణయ్ రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, యాదగిరి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుక సందర్భంగా ముగ్గుల పోటీలు

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 17

దాచారం గ్రామంలో భారత్ ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరిం చుకొని భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు . ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ , ద్వితీయ బహుమతులు సాధించిన మహిళలకు పట్టు చీరలు తృతీయ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు . ఇచ్చారు విజేతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపి,విజేతలకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ అధ్యక్షురాలు మారవేణి దివ్య బహుమతులు అందజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను గ్రామస్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు . స్వీట్లు అరటిపండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కొలనూరి ముత్తక్క, కరికే నవీన్, పొన్నం రాజా శేఖర్, బూత్ అధ్యక్షులు, మారావేణి రాజు (శ్రీశైలం ), ఎల్లంకి శ్రీనివాస్, నరిగే మహేష్, ఉప్పుల జీవన్ రెడ్డి, అలవాలా భారతి,బెజ్జంకి అశ్విత, డాన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,....



## కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం**




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 17, 2026**

కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిళ పాల్గొన్నారు.ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గేయం, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను విప్ వివరించారు.ఉద్యానవన పంటల అభివృద్ధికి కృషి చేసిన మండల వ్యవసాయ అధికారులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారు పుట్ట సుమన్‌కు మంజూరైన ఎలక్ట్రిక్ ట్రాలీ ఆటోను ప్రభుత్వ విప్ వేముల వీరేశం, కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులు కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్వో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి

**- గుంజపడుగు సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్**



**మంథని సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**
పరిసరాల పరిశుభ్రత పై గ్రామంలో అందరూ అవగాహన కలిగి ఉండాలని గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ కోరారు. గురువారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలో స్వచ్ఛతా హే సేవ కార్యక్రమంలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త. శానిటరీ చెత్త గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించినట్లు ఆమె తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి అనారోగ్య కరమైన సమస్యలు ఉండవని ఆమె గుర్తు చేశారు. విద్యార్థిని విద్యార్థులందరూ మీ మీతల్లిదండ్రులకు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించాలని, ప్లాస్టిక్ గ్రహీత గ్రామంగా స్వచ్ఛ గ్రామంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలక లక్ష్మీ, దొడ్డిపట్ల శంకర్. దేవరకొండ పోచం, దేవళ్ళ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు శివ లీల గారు, కార్యదర్శి సతీష్ కుమార్తోపాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంథని పట్టణ అభివృద్దే శ్రీధర్ బాబు ధ్యేయం

**- రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్**



**మంథని, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**
మంథని పట్టణ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయమని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మంథని పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో నష్టపోతున్న వారిని సంప్రదించి పనులు ముందుకు తీసుకెళ్లాలని తమకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారని వారు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా పక్షపాత వైఖరి అవలంబించవద్దని మంత్రి సూచించినట్లు వారు పేర్కొన్నారు. నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. మూల మలుపుల వద్ద అలాగే నాలుగు రోడ్లు కలిసే ప్రాంతం విస్తారంగా ఉండాలని ప్రణాళికలను రూపొందించినట్లు వారు వివరించారు. గతంలో రోడ్లు చిన్నగా ఉండడంతో రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం మూలంగా అనేక ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరం అయిన చోట్ల నూతన స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తో పాటు గ్రామస్తులు మహావాది విజయ్ కుమార్, రంగి అమర్నాథ్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్: సోఫీనగర్:మీడియా టుడే సెప్టెంబర్ 17, 2026**
నిర్మల్ పట్టణం సోఫీనగర్ లో విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను స్థలం, విద్యుత్ ఉపకేంద్ర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మ్యాపులను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, డిఈ నాగరాజు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాచారం, సెప్టెంబర్ 17(మీడియా టుడే):**



మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన నారోజు భారతమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా. రాజునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భారతమ్మ కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని రాజునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం, వార్డు సభ్యులు నిత్తి బీరప్ప, కొండాపురం సుష్మ శ్రీశైలం, మూలి రమేష్,నర్సింహ,రాందాస్,బిక్షపతి, బుగ్గరాములు,జంగయ్య, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారులు కేశవరావు**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 17**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళ్లు అర్పించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతోమంది మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో మన జిల్లాను అభివృద్ధి పథంలో మొదటిస్థానంలో ఉండేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ పథకాలను పేదలకు అందించడంతోపాటు జిల్లా ను అన్నిరంగాలలో అభివృద్ధి పరచడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో చెందడం అంటే కలెక్టర్, జిల్లా అధికారులు యంత్రాంగం ఎంతో కృషి చేయడమేనన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడం, అంగన్ వాడీల నిర్వహణ,రేషన్ కార్డుల పంపిణీ, అభయహస్తం పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి, ఆరోగ్య కేంద్రాలు,రైతు భరోసా, మహిళ, చిన్నారుల భద్రత కోసం టీ సేఫ్ యాప్ వంటి ఎన్నో పథకాలను ప్రజలకు ఉపయోగపడేలా పథకాలను ప్రభుత్వం రూపొందించి అమలు పరుస్తుందన్నారు. తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాటయోధులైన మహనీయుల స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహాముతో అందరం కలిసికట్టుగా శ్రమించి సంక్షేమం మరియు సమతుల్య అభివృద్ధి కలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో జిల్లా మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ నర్సింహులుయాదవ్, గ్రాంధాలయ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజాస్వామ్యానికి పునాది

**- అర్హులైన గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం ,సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రజాస్వామ్యానికి పునాది అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపుతూ సమాజాన్ని సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించడమే ప్రజా పాలన లక్ష్యమన్నారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో పీవో పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాలేదని, అప్పటి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రయత్నాలతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని రాహుల్ తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజన సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏల ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ఆదివాసీ కుటుంబాలు, గిరిజన విద్యార్థులు,



పీవీటీజీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. విద్య, వైద్యం, మౌలిక వసతులతో పాటు గిరిజన రైతులకు వ్యవసాయ విద్యుత్, బోర్లు, మోటార్లు, యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి రుణాలు, పోడు భూములకు పట్టాలు వంటి ప్రయోజనాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి ఆనంద కుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఏవో సున్నం రాంబాబు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పివిటిజి అధికారి గన్యా నాయక్, ఏడిఎంహెచ్వో సైదులు, డిఎం జిసిసి రామానందం, మేనేజర్ ఆదినారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్ మాస్టర్ చలపతి, బిక్ష ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను బలోపేతం చేద్దాం

**డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య**



**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**
త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను మరింత బలోపేతం చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (రెడ్ హౌస్)లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యక్రమానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూఅనేకపోరాటాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టానికి సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఆ చరిత్రను స్మరించుకుంటూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజల హక్కులు, గౌరవం, సంక్షేమాన్ని కాపాడుతూ ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు .త్యాగధనుల స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.


# త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను బలోపేతం చేద్దాం.

**డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**
త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను మరింత బలోపేతం చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (రెడ్ హౌస్)లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యక్రమానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూఅనేకపోరాటాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టానికి సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఆ చరిత్రను స్మరించుకుంటూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజల హక్కులు, గౌరవం, సంక్షేమాన్ని కాపాడుతూ ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత




ప్రగతిపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

# కలెక్టరేట్‌లో గణనాథునికి కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు

**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 17, 2026**
కలెక్టరేట్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పూజలు చేసి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం పూజారులు కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేష్, కార్యాలయ పర్యవేక్షకులు ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పింఛన్లపై సర్వే షురూ!

**16 గ్రామపంచాయతీల్లో 600 దరఖాస్తులు.**

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అధికారుల క్షేత్రస్థాయి తనిఖీలు**



**నడిగూడెం, సెప్టెంబర్ 17(మీడియా టుడే)–:**
మండల వ్యాప్తంగా చేయూత పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులపై సర్వే ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 600 దరఖాస్తులు ఉన్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. గ్రామాల వారీగా ఎంపిక చేసిన అధికారులు లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.మండల కేంద్రం నడిగూడెంలో చేయూత పింఛన్ల సర్వేను వ్యవసాయ అధికారి గోలిమన్సూర్ చేపట్టారు. మండల కేంద్రంలో మొత్తం 74 దరఖాస్తులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించి, లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.సర్వే సమయంలో లబ్ధిదారులు తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని, అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. అధికారులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను పరిశీలించి, అర్హతలను నిర్ధారించినఅనంతరం వివరాలను పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా, లబ్ధిదారురాలు శతకోటి సైదమ్మ, తంగేళ్ల లక్ష్మి, శతకోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలోఘనంగా ప్రజా పాలనదినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి సెప్టెంబర్ 17 మీడియాటుడేప్రతినిధి**
గురువారం నేలకొండ పల్లిలోని పలు ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రజాపా లనది నోత్సవం కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహి ంచా రు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాల యంలో కార్యదర్శి. నేలకొండపల్లి సొసైటీ కార్యాలయాల్లో సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య. తాసిల్దార్ కార్యాలయంలో. తాసిల్దార్ రాంప్రసాద్.మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో.ఎంపీడీవోఎర్రయ్య. మండల విద్యాశాఖఅధికారికార్యాలయంలో ఎంఈఓచలపతిరావు. పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి. నేలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలంవెంకటలక్ష్మిజాతీయజెండానుఆవిష్కరించారు.అనంతరంవారుమాట్లాడుతూ. పోరాటయోధులఫలితంగానిజాంసంస్థానంలోభాగమైనతెలంగాణసెప్టెంబర్17, 1948నభారతయూనియన్.లోవిలీనమైనదని,వారిత్యాగాలనుండిమరింత స్ఫూర్తిని పొందాల్సిన అవసరం ఉందనివారుపేర్కొన్నారు భారతదేశానికి 1947ఆగస్టు15నస్వాతంత్ర్యంవచ్చినప్పటికీనిజాంనవాబుతనసంస్థానమును ఇండియన్ యూనియన్ లో విలీనం చేయకపోవడం వల్ల ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం రాలేదు.తెలంగాణ ప్రాంతంలో నిజాంనియం తృత్వపాలనను ,దొరలు,భూస్వాములదౌర్జన్యాలను సహించలేక బాంచన్ దొర కాల్మొక్త అను బడుగు జీవులు సైతం బందూకులు చేతబట్టి తెలంగాణ విమోచన కోసం పోరాటంచేశారనివారుపేర్కొన్నారు.చరిత్రలో కనీవిని ఎరుగని పోరాటం ఇక్కడ జరిగిందని,భారత ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకొని పోలీస్ చర్య గావించడం వల్ల నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్‌లో ఎంబిబి ఎస్ సీటు సాధించిన తెల్లబల్లి గ్రామ వాసి



**నడిగూడెం, సెప్టెంబర్ 17(మీడియా టుడే)–:**
సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామ వాసి మాజీ సైనికులునెమ్మాది రామారావు కుమార్తె సహస్ర కు తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ సీటు సాధించింది. గ్రామంలో మొదటి విద్యార్థినిగా ప్రతిష్టాత్మకమైన తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ సాధించింది.దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించడం ద్వారా సహస్ర ఈ అవకాశం పొందింది. కష్టపడి చదివి, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించిన సహస్ర కు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.సహస్ర భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు అని మాజీ సైనికుడు నెమ్మాది రామారావు కుటుంబానికి ఇది గర్వకారణమైన సందర్భంగా పలువురు పేర్కొన్నారు.కష్టపడి చదివితే సాధ్యం కానిది లేదు అని సహస్ర విజయాన్ని చూసి చెప్పుకోవచ్చు అని గ్రామస్థులు నాయకులు అన్నారు.

# కేసీఆర్‌కు కృతజ్ఞతగా పాలాభిషేకం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు ఆదేశానుసారం 12వ వార్డు ఇంచార్జ్ బంటు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తండా ప్రాంతాలకు చెందిన గిరిజనులు, లంబాడీ నాయకులు, తండావాసులు కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతగా పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన రిజర్వేషన్లను ఆరు శాతం నుండి పది శాతానికి పెంచడం, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టినందుకు కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులు, తండావాసుల అభివృద్ధి కోసం గతంలో చేపట్టిన చర్యలను గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ బంటు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దుం పాషా, బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ మాజిద్, డిఆర్సియు నాయక్, రవి నాయక్, బాలు నాయక్, రాంబాబు నాయక్, సంతోష్ నాయక్, బుజ్జి నాయక్, అభినాయక్, శ్రీధర్ నాయక్, కృష్ణ నాయక్, రమేష్, నరేష్, చింటూ నాయక్, నరసింహ, మహేష్ నాయక్, సైదా నాయక్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల గుర్తింపునకు వైద్య శిబిరం

**భద్రు తండాలో వైద్య, ఎన్‌సీడీ స్క్రీనింగ్.. 30 ఏళ్లు దాటిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు**

**ఖానాపూర్ మండలం సెప్టెంబరు 17, మీడియా టుడే.**
వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం మంగళవారిపేట సబ్ సెంటర్ పరిధిలోని భద్రు తండాలో గురువారం వైద్య, ఎన్‌సీడీ (అసాంక్రమిక వ్యాధుల) స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహి ంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.జ్వరం, జలుబు, దగ్గు తదితర అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. జ్వరం ఉన్న వారికి ఆర్‌డీటీ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లో భాగంగా 30 ఏళ్లు దాటిన వారికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. రెండు వారాలకు మించి దగ్గు కొనసాగితే కఫం (స్పుటమ్) పరీక్ష చేయించుకోవాలని సూచిం చారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు వినోద, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ భద్రూ, ఆశా కార్యకర్తలు రమాదేవి, అనిత, సునీత, రఫీనా, నీల, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండలం ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న

# సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

**స్థానిక సమస్యలను గుర్తించాలి- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 17):**
పరిష్కరించడానికి మరియు ప్రజాక్షేమమే పరమావధిగా నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సమావేశం ఒక గొప్ప వేదిక. టీపీసీసీ డిసిసి అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన నియోజకవర్గంలో వ్యవసాయమే జీవనాధారం. ప్రతి ఎకరానికి సాగునీరు అందివ్వడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు సకాలంలో అందేలా చూడటం మన మొదటి బాధ్యత. రైతుల సమస్యల పట్ల అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని మండలంలోని ప్రతి గ్రామానికి, తండాకి స్వచ్ఛమైన తాగునీరు అందుతుందో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపం లేకుండా మురుగునీటి కాలువల నిర్వహణను వేగవంతం చేయాలని ఆదేశించారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడాలని, పాఠశాలలకు విద్యార్థుల హాజరు శాతం పెరగాలి. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్ సి )లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి, వైద్యాధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా చేరాలని, రోడ్లు, విద్యుత్ సరఫరా, గ్రామ పంచాయతీ పనుల్లో నాణ్యత పాటించాలని,పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం చాలా ముఖ్యం అని అన్నారు. ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమ



వుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని హెచ్చరించారు .మన లింగాల మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆశిస్తున్న నన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల గ్రామంలో మోడీ జన్మదినం సందర్భంగా

# శివాలయంలో బిజెపి ఆధ్వర్యంలో అర్చన కార్యక్రమం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడ సెప్టెంబర్ 17:రామన్నపేట,ప్రతినిధి**

ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ దేశ సేవలో మోడీ చూపుతున్న అంకితభావం,దూరదృష్టి, నాయకత్వం భారతదేశాన్ని మరింత అభివృద్ధి,ప్రగతి, వైభవం వైపు నడిపించాలనివికసిత్ భారత్ నిర్మాణం అనే మహత్తర సంకల్పం సాకారం కావాలని,మన దేశం ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థానాన్ని సాధించాలని భగవంతుని ప్రార్థిస్తూ దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుస్తున్న గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు నాటడం జరిగింది తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో డోగిపర్తి భాస్కర్,ఏలూరి రవి,యాదాసు లక్ష్మణ్, మామిండ్ల కృష్ణ,కొమిర తిరుమలేష్,కృష్ణ, బూడిద కిరణ్,కర్నాటి నరేష్, పాలల శేఖర్,పున్న శ్రీకాంత్,సూరపెల్లివీరేందర్,బూడిదఉదయ్,తంగళ్ళప ల్లినందకిషోర్, కూరెళ్ళ రామకృష్ణ,కర్నాటి రాము,గాదె స్వామి,గాదె అశోక్,చరణ్,సాయి, మామిండ్ల నాగమ్మ, బూడిద నరసమ్మ తదితరులు పాల్గన్నారు.

# గీతంలో ఘనంగా అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 17 :**
సేవా స్ఫూర్తిని, శ్రద్ధను చాటుతూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హౌస్ కీపింగ్ విభాగం 'ప్రతి శుభ్రమైన ప్రదేశం వెనుక, శ్రద్ధ వహించే ఒక బృందం ఉంటుంది' అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలు 2026ను ఘనంగా జరుపుకుంది. ప్రాంగణం పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా, ఆహ్వానించదగినదిగా ఉంచడానికి తెర వెనుక నిశ్శబ్దంగా పనిచేసే అంకితభావం గల బృందాన్ని ఈ వేడుక గుర్తించింది. వారి పని తరచుగా గుర్తించకపోవచ్చు, బహుశా అదే మంచి సేవకు గొప్ప నిదర్శనం. ప్రతిదీ సజావుగా సాగినప్పుడు, దానిని సాకారం చేసే వ్యక్తులు అరుదుగా కనిపిస్తారు. హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, హౌస్ కీపింగ్ బృందం యొక్క నిబద్ధతను, బాధ్యతను ప్రశంసించగా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, సజావైన ప్రాంగణ అనుభవాన్ని సృష్టించడంలో వారి సహకారాన్ని గుర్తించారు. గణేష వందనతో ఆరంభమైన ఈ కార్యక్రమంలో, వారం రోజుల పాటు జరిగే వేడుకల వీడియోను ప్రదర్శించారు. వినోదభరితమైన ఆటలు, బహుమతుల పంపిణీ, ఆ తరువాత హౌస్ కీపింగ్ బృంద సభ్యులతో ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమం జరిగాయి. తేనీరు విందుతో కూడిన ఆత్మీయ సమావేశంతో




ఈ వేడుక ముగిసింది. దీంతో హౌస్ కీపింగ్ బృందం తాము విలువైనవారిగా, గౌరవించబడిన వారిగా భావించింది. దాని సందేశం చాలా సరళమైనది, గొప్ప సేవ అంటే ఎల్లప్పుడూ కనిపించడం కాదు, అది శ్రద్ధ చూపడం, నిలకడగా ఉంటం, ప్రతి అనుభవాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగేలా చేయడం.

## నేషనల్ సైన్స్ సెమినార్‌లో క్రిష్ణవేణి విద్యార్థికి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 17:రామన్నపేట,ప్రతినిధి

జిల్లా కేంద్రంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి లో ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు.ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047 అంశం పై భువనగిరి జిల్లా కేంద్రం లోని బీచ్ మహల్ హైస్కూల్ లో నిర్వహించిన సెమినార్ లో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు తస్లీం ఖానం,ఎస్.శ్రీకారుణ్య పాల్గొని తమ అద్భుతమైన వీడియో ప్రదర్శన,అంశంపై విశ్లేషణ తో అందరినీ ఆకట్టుకుని జిల్లా స్థాయి ద్వితీయ హుమతి సాధించినట్లు ఆయన తెలిపారు.గైడ్ టీచర్ మురళి సార్, విద్యార్థులకు సహకారం అందించిన ఉపాధ్యాయులను ఆయనతో పాటు, పాఠశాల ప్రిన్సిపాల్ బి.సురేష్,అకాడమిక్ డైరెక్టర్ జె.వి.ఎన్ ఎస్ మణి,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 17 :



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో గురువారం తెలంగాణప్రజాపాలనదినోత్సవాన్నిఘనంగాజరుపుకున్నారు. ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ తో కలిసి ప్రధాన పరిపాలనా భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతానికి, రాష్ట్ర గీతానికి వందనం సమర్పించారు. అనంతరం, విద్యార్థుల మెరుగైన సంక్షేమం కోసం క్యాంపస్‌లో విద్యా వాతావరణాన్ని నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె. పద్మావతి, డా. ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్, డా. ఎస్. రమాకాంత్, సీఓఈ డా. డి. సురేష్ కుమార్, విద్యా విభాగాల అధిపతులు, ఆచార్య అబ్రారుల్ బాఖి,పరిపాలనా అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీడియా టుడే ఎఫెక్ట్ తో కదిలిన ఎస్బిఐ అధికారులు

చిలుకూరు:- సెప్టెంబర్ 17( మీడియా టుడే )

మీడియా టుడే పత్రికలలో నిర్లక్ష్యమా, నిర్వహణ లోపమా?? అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆగ మేఘాల మీద కదిలిన అధికారులు అపరిశుభ్రంగా ఉన్న బేతావోలు ఎస్బిఐ బ్యాంకులో మూత్రశాలలు టాయిలెట్స్ రిపేర్ చేయించి వాడకులకు తీసుకురావడం జరిగింది. బేతవోలు ఎస్బిఐ లో ఉన్న దుస్థితిని, అక్కడి మహిళలు పడుతున్న అవస్థలు చూసి భాజపా మండల అధ్యక్షులు పారెల్లి మహేష్ మీడియా టుడే తో ఆవేదన వ్యక్తం చేసినాడు పాత్రికేయ మిత్రుడు చిలుకూరు మండల మీడియా టుడే రిపోర్టర్ వేముల వెంకటేష్ చేసిన కృషికి అధికారులు కదలడంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగ ప్రసాద్ కి అంతర్జాలంలో ఫిర్యాదు చేయడంతో వారి స్పందనతో టాయిలెట్స్ రిపేర్ చేయడంతో వారు పాత్రికేయులకు లీడ్ బ్యాంకు మేనేజర్ నాగ ప్రసాద్ కి, సంబంధిత బ్రాంచ్ అధికారులకు పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు


మీడియా టుడే
నిర్లక్ష్యమా నిర్మాణ లోపమా..?
చిలుకూరు మండలం లోని బేతవోలు ఎస్బిఐ బ్యాంకులో అపరిశుభ్రంగా,
నిరుపయోగంగా ఉన్నటువంటి టాయిలెట్స్ పట్టించుకోని అధికారులు
చిలుకూరు:- సెప్టెంబర్ 10 (మీడియా టుడే )
చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో నిర్వహణ లోపంతో టాయిలెట్స్ నిరుపయోగంగా పడి ఉన్నవి, బ్యాంకు నిర్వాహనకు నిధులు జమవుతున్నాయా లేక జమ అవుతున్న నిధులు సంబంధిత కార్యనిర్వాహణ అధికారులు దుర్వినియోగపరుస్తున్నారా వారి నిర్లక్ష్యం వల్ల బ్యాంకులోని టాయిలెట్స్ ఈ విధంగా ఉన్నవా అని వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు బేతవోలు గ్రామంలో ఉన్నటువంటి ఎస్బిఐ బ్యాంకు కి సుమారు చుట్టుపక్కల ఏడు గ్రామాల నుండి నిత్యం డ్వాక్రా సంఘాల మహిళలు వచ్చి పోతుంటారు, ఖాతాదారులు వచ్చిపోతుంటారు అని నిర్వాహన నిర్లక్ష్యంతో వాటిని వినియోగించడం కష్టంగా ఉందని మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వీటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకొని రావాలని బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అన్నారు
epaper.mediatodaydaily.in | 11 Sep, 2026 | Page: 5
For more details, visit epaper.mediatodaydaily.in

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

సూర్యాపేట, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):





ప్రజా పాలన ప్రజాస్వామ్యానికి పునాది అని చివ్వెంల తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. చివ్వెంల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మహేశ్వర్, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం జాతీయ గీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని తెలిపారు.రాచరిక పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంక్షేమాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవంతమైన ప్రజా పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో డిటి జ్యోతి,ఆర్ ఐ లు శ్రీనివాస్, శ్రావణి,రెవెన్యూ సిబ్బంది, ఎంపీఓ దయాకర్,మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు,టైపిస్ట్ మల్లేష్, ఇంచార్జ్ ఏపీఓ, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**- త్యాగాల స్ఫూర్తితో ప్రజా సేవకు పునరంకితం కావాలి -సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

భద్రాచలం ,సెప్టెంబర్ 17 (మీడియా టుడే):



భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిందన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కోసం పనిచేస్తున్నందున మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సబ్ కలెక్టర్ సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఉద్యోగ ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు.కార్యక్రమంలో డీఏఓ భగవాన్ రెడ్డి, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారసులు కమ్యూనిస్టులే

**బైకు జాతను ప్రారంభించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు.**

**తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్.**

**అ పోరాటాలు బిజెపి వాళ్లు ఆర్ఎస్ఎస్ వాళ్లు ఒక్కరు లేరు చరిత్ర నిరూపించండి.**

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 17):

తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైకు జాతను జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ నాయకులు చరిత్రను తెలుసుకోలేని బుద్ధిహీనులని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 'బాంచన్ దొర కాళ్ళు మొక్కుతా' అన్న చేతులు..బందూక్‌లు పట్టి వెట్టికి, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. చిట్యాల ఐలమ్మ నాలుగు ఎకరాల భూ పోరాటం విసునూరు రామచంద్రారెడ్డి 50వేల ఎకరాల భూమిపై కొనసాగిందన్నారు. నిజాం పాలనలో కొనసాగిన బానిసత్వానికి వ్యతిరేకంగా ఈ పోరు నడిచిందని గుర్తు చేశారు. ఈ పోరాటంలో ఎందరో అమరులయ్యారని తెలిపారు.'దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో భూస్వాముల చెరలో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని పేద రైతులకు పంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాదేనని అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి జీవం పోసిందని అన్నారు. ఈ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిందన్నారు. ఇలాంటి పోరాటాన్ని వక్రీకరిస్తూ బీజేపీ కాషాయదళం. విమోచన దినంగా సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజలకు ఎక్కడ విమోచనం కలిగిందో బీజేపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ శ్రేణులకు చరిత్ర తెలియకపోతే తెలుసుకోవాలని సూచించారు. సాయుధ పోరాటం కుల, మతాల కోసం సాగిన పోరాటం కాదని. నిరంకుశ, నియంత నిజాం సర్కారుపై చేసిన మహోత్తరమైన పోరాటమని స్పష్టంచేశారు. కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగానే నిజాం సర్కార్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యం నిజాం రజాకర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టులను జైల్లో పెట్టిందని గుర్తుచేశారు. నాటి నిజాం పాలనలో భూస్వాముల వద్ద వేల ఎకరాల భూమి పోగు పడినట్లు నేడు మోడీ పాలనలో వేలకోట్ల ప్రజాధనం మోడీ అనునాయుల వద్ద పోగుపడుతుందన్నారు.నిజాంల రజాకార్ల సంస్థ నాటి భూస్వాములకు ఎలా రక్షణగా ఉందో.. నేడు మోడీ ప్రభుత్వంలో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న దోపిడీదారులకు ఆర్ఎస్ఎస్ సంస్థ అలాగే అండగాఉంటుందన్నారు.నిజాం వారసుడిగా మోడీ రజాకార్ల వారసులుగా ఆర్ఎస్ఎస్ పని చేస్తోందని తెలిపారు. ఆనాడు సాయుధ పోరాటంలో నిరంకుశ నిజాం సర్కార్ మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వారసులుగా.. ఎర్రజెండా బిడ్డలుగా.. భవిష్యత్‌లోనూ దేశంలో ఈ మోడీ లాంటి నియంత పాలకులను తరిమికొట్టేందుకు సీపీఐ(ఎం) ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇందుకు ప్రజలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. నిజాం రాజు హైదరాబాద్‌ను భారతదేశంలో కలపకుండా నిరంకుశంగా వ్యవహరించారని, వేల ఎకరాల భూములపై పెత్తనం సాగించాడని తెలిపారు. ఆరాచక పాలనకు వ్యతిరేకంగా నిజాం పాలన అంతానికి ఆనాడు కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యం చేసి కులమతాలకు అతీతంగా ప్రజా పోరాటం సాగించారని తెలిపారు. దొడ్డి కొమురయ్యను హతమార్చిన తర్వాత పోరాటం ఉధృత రూపం దాల్చిందని వివరించారు. నిజాంకు తొత్తులుగా ఉన్న భూస్వాములు, జమిందార్లు, జాగీర్‌దార్లకు, దేశ్ ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ ప్రాంతంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచింది తెలంగాణ సాయుధ పోరాటమేనని చెప్పారు. ఈ పోరాటం ద్వారా 3వేల గ్రామాలను విముక్తి కలిగిందని, అనేక మంది ఈ పోరాటంలో



అమరులయ్యారని గుర్తు చేశారు.సమానత్వం సాధికారత కోసం మరో పోరాటం చేయాలని అన్నారు. నిజాం రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్రకమ్యూనిస్టులదేనన్నారు. తెలంగాణ విమోచనం పేరిట చరిత్రను మతోన్మాద శక్తులు వక్రీకరిస్తున్నాయని తెలిపారు. సాయుధ పోరాటానికి ఆర్ఎస్ఎస్, బీజేపీకి ఏ మాత్రం సంబంధం లేదని తెలిపారు. సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన పోరాటాన్ని హిందూ,ముస్లిం మతాల మధ్య కొట్లాటగా మార్చేస్తూ ప్రజలను చీల్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాద భావజాలంతో ముందుకు వస్తున్న బీజేపీ తప్పుడు ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. బైక్ జాత బలమూరు నుండి కొండనాగుల కొత్త గుడిసెలు రామనగర్ కాలనీదుగా అచ్చంపేటకు చేరుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ మండల కార్యదర్శి శంకర్ నాయక్ జిల్లా నాయకులు మల్లేష్ ,చింతల నాగరాజు, నిర్మల, సైదులు, కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బి రాములు సిపిఎం గ్రామ కార్యదర్శి ఎండి బాబర్ మండల నాయకులు ఎంపీ లాల్ మమ్మద్,శ్రావణ్ కుమార్, ఆంజనేయులు, కృష్ణయ్య, బాలరాజు, విష్ణు మల్లేష్, రాధాకృష్ణ, పాండు, శ్రీరామ్, శంకర్, లక్ష్మణ్, కిష్టు,రాజేందర్, రేణయ్య, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అసలైన చరిత్రను దాచి కల్పిత చరిత్రను సృష్టించడం

## కాంగ్రెస్ నైజం బిజెపి మండల అధ్యక్షులు పారేల్లి మహేష్




చిలుకూరు:- సెప్టెంబర్ 17 (మీడియా టుడే)

నిజాం ప్రభుత్వ నిరంకుశత్వానికి చరమ గీతం పాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ ఆపరేషన్ పోలో ద్వారానే హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం జరిగి 78 సంవత్సరాలు పూర్తయిందనినిజాం ప్రభుత్వ నిరంకుశత్వాన్ని అరాచకాన్ని నేటి యువతియువకులు, బాలలుకు చరిత్రను తెలవకుండా నిజాం సైన్యాధికారి ఖాసీం రాజ్వి వారసులు నడుపుతున్న వీ×వీ మజిలీస్ పార్టీతో అంటకాగుతూ వారికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం ను ప్రజా పాలన దినోత్సవం గా జరపడం మజిలీస్ తో ఉన్న లోపాయి కారి ఒప్పందాల వల్లనే అని, ఆరోజు ఆపరేషన్ పోలో జరిగి ఉండకపోతే ఈరోజు మనం తూర్పు పాకిస్తాన్ లో ఉండే వాళ్ళమని, ఆర్ఎస్ఎస్ లేకపోతే సూడో సెక్యులర్ అయినటువంటి కమ్యూనిస్టు వల్ల రష్యా కి అనుసంధానంగా రష్యా దేశం పరాయి పాలనలో ఉండే వాళ్ళమని నాటి నిజాం రాజు మీద పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ వందేమాతర గీతా ఆలాపనతో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పారెల్లి మహేష్ జాతీయ జెండా ఎగరవేసి జనగణమన తో కార్యక్రమం ముగించిన అనంతరం ఈ విధంగా వారు ప్రసంగించారు. తదనంతరం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు యదా రమేష్, మండల ప్రధాన కార్యదర్శిలు కొండా శీను, రామినేని నరసింహ వర్మ, జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిప్పిరి శెట్టి బసవయ్య, జిల్లా కౌన్సిల్ కమిటీ సభ్యులు బత్తిని శీను, మోదుగ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కోడారు సుదర్శన్, బాలబోయిన వెంకటి, యారగాని బజార్ కోటేష్, వన్నాపురం సతీష్, బాదే మల్లికార్జున వర్మ, సోషల్ మీడియా కన్వీనర్ బుడిగా వీరబాబు, ముక్క ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## త్రిపురారం 3 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహా కార్యక్రమం

త్రిపురారం సెప్టెంబర్ 17 మీడియా టుడే
(నల్లగొండ జిల్లా బ్యూరో )

శాంతి ఆదేశాల మేరకు త్రిపురారం 3వ అంగన్వాడీ కేంద్రంలో ఈ రోజు పోషణ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, శూన్యం నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బలవర్ధకమైన పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే టేక్ హోమ్ రేషన్ (త్ర ) ను ఉపయోగించి వివిధ పౌష్టికాహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవచ్చో, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని సూపర్‌వైజర్ మల్లేశ్వరి వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భైరం లక్ష్మి కృష్ణ, ఉపసర్పంచ్ అనుముల




నాగమణి పాపిరెడ్డి, 6వ వార్డు మెంబర్ కుంచెం శ్రీకాంత్, సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఏలేశ్వరి, మంగమ్మ, సరిత, పర్వీన్ బేగం, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రవికుమార్ యాదవ్**




శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 17:

అంజయ్య నగర్ డివిజన్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను, వారి అమరత్వ స్ఫూర్తిని స్మరించుకున్నారు. భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ 'ఆపరేషన్ పోలో' ద్వారా నిజాం మెడలు వంచి, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేశారు. దీనికి గుర్తుగానే ప్రతి ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ స్వాతంత్ర్యం కోసం, స్వతంత్ర భారత్‌లో విలీనం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధులను స్మరించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వినయ , ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సరోజ, ఆమని, కిషన్ సింగ్, ఆత్మారం, ముకేష్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, త్యాగాల ఫలితంగా రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యలను అధికారులు సమర్థవంతంగా పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి

**-పతాకావిష్కరణలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 17 :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన త్యాగధనుల స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. వారి త్యాగాలను వృథా కానివ్వకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, పార్టీ నాయకులు దావు సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మర్రి ఓదెలు యాదవ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం గౌడ్, రేవెల్లి రాజలింగం, సాయిరి దేవయ్య, మేడి అంజయ్య, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, అట్ల అనిల్, రెడ్డిగారి రాజు, రావుల కృష్ణ, తాళ్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అల్పాహారం, పాలు కార్యక్రమం ప్రారంభం






**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 17**

సైదాపూర్ మండలం లోని ఊరా వెంకటేశ్వర్ల పల్లి పాఠశాలలో ఈరోజు అల్పాహారం, పాలు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, గ్రామ పంచాయతీ చైర్ పర్సన్ భాషవేణి నీల, ఊరా సెక్రెటరీ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎవి శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం మరియు పాఠశాల హాజరునుమెరుగుపరచడంలో ఈ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈరోజు ఎంపీపీ ఎస్ వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సెప్టెంబర్ 17 సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయి శెట్టి చంద్రయ్య, గ్రామ పంచాయతీ చైర్ పర్సన్ భాషవేణి నీల, ఊరా సెక్రెటరీ కొండల్ రెడ్డి, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో తాడికల్ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 17 :** కరీంనగర్ జిల్లాకేంద్రంలోని శ్రీ మైత్రి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాతను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. తాడికల్ సర్పంచ్ అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆ ఆస్పత్రికి వెళ్లి సుజాతను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కవ్వంపల్లి సదరు వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాసగౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, తాడికల్ ప్యాక్స్ చైర్మన్ కీసర సంపత్, డైరెక్టర్ జనగామ రాజయ్య, నాయకులు ఆడెపు అజయ్, వెంగళ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 22-A పేరుతో ప్రజలను భయపెట్టొద్దు




**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (మీడియా టుడే)** 22- ఏ భూముల అంశాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని తెలంగాణ హ్యాండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి దూడం వెంకట రమణ, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ కారణంగా పేదల పట్టా భూములకు సంబంధించిన పలు సమస్యలు తలెత్తాయని వారు పేర్కొన్నారు. భూ రికార్డులు, నిషేధిత జాబితాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. నిజమైన పట్టాదారుడి భూమి పొరపాటున 22- ఏ జాబితాలో చేరితే రికార్డులను పరిశీలించి న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**440 ఎకరాలపై విచారణ జరపాలి :**

కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించినట్లు పేర్కొంటున్న సుమారు 439.30 ఎకరాల భూములపై సమగ్ర విచారణ జరపాలని దూడం వెంకట రమణ, గుడిపాటి నర్సయ్య డిమాండ్ చేశారు. ఆయా భూముల హక్కులు, రికార్డులు, లావాదేవీలు, వర్గీకరణపై పారదర్శకంగా విచారణ జరగాలని కోరారు. ప్రభుత్వ భూమిగా తేలిన భూములను చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుని భూమిలేని అర్హులైన పేదలకు అందించాలని అన్నారు.

**జగదీశ్‌రెడ్డి కుటుంబ భూములపైనా విచారణ చేయాలి :**

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లలో ఉన్నట్లు పేర్కొంటున్న రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు గ్రామంలోని భూములపైనా రికార్డులను పరిశీలించి విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఇనాం, మాఫీ ఇనాం భూములుగా పేర్కొంటున్న భూములు వారి పేర్లలోకి ఏ విధంగా వచ్చాయనే అంశాన్ని పరిశీలించాలన్నారు. 2014-- 2023 మధ్య బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న నాయకులు, వారి కుటుంబ సభ్యుల ఆస్తులపైనా చట్టబద్ధమైన, నిష్పాక్షికమైన విచారణ జరగాలని కోరారు.

**భూ భారతి ద్వారా పేదలకు న్యాయం :**

భూ రికార్డుల్లో పారదర్శకత, పేదల భూములకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఎవరు తప్పు చేసినా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందేనని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అన్నారు. నిజమైన పట్టాదారుల హక్కులను కాపాడటంతో పాటు ప్రభుత్వ భూములను రక్షించడం ప్రజా ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్, డీసీసీ మాజీ కార్యదర్శి నాగుల వాసు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సూర్యాపేట చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత, తెలంగాణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, పీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి రామడుగు నవీన్, వెలుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవం కాదు ముమ్మాటికి విలీన దినోత్సవం

**తెలంగాణ ప్రజలకు శాశ్వత శత్రువు కాంగ్రెస్-కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్త పరిస్థితులలో తెలంగాణ.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 17**

తెలంగాణ విలీన దినోత్సవం సెప్టెంబర్ 17సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ జాతీయ సమైక్యత,సమగ్రత కోసం నాటి నిజాం సంస్థానం భారత యూనియన్ లో 1948సెప్టెంబర్ 17న విలీనం చేయబడ్డది కాబట్టి ఇది ముమ్మాటికి విలీన దినోత్సవంగా జరుపుకోవాలని పునరుద్ఘాటించారు. ప్రజలు కోసం సాయుధ పోరాటం చేసి ఎందరో అమరులై ప్రజాస్వామ్యం, హక్కులు,సమైక్యత కోసం భారత యూనియన్ లో విలీనం అయినారని అందుకే జాతీయ సమైక్యత దినోత్సవంగా బి.ఆర్.ఎస్ భావిస్తోందని అన్నారు. నాటి నుండి నేటి వరకు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శాశ్వత శత్రువుగా చరిత్రలో నిలిచిపోయిందని ముమ్మాటికి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. నేటి కాంగ్రెస్ పార్టీ పాలనలో కరెంట్ కోతలతో,సాగు జలాల కొరతతో ,యూరియా కొరతతో,సంక్షేమ పథకాల కొరతతో తెలంగాణలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్ నందిమల్ల.అశోక్, ˇంధం.ఎ ˇరంజ్యోతి వనం.రాములు,దిలీప్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి,వెంకటస్వామి,శివరామ్ రెడ్డి,ఉంగ్లం. తిరుమల్, చంద్రశేఖర్ నాయక్,జాత్రు నాయక్, దేవర్ల.నరసింహ, కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,మురళి సాగర్,స్వాతి హరిబాబు,శిరీష రమేష్ గౌడ్,పలుస.శంకర్ గౌడ్,గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, మంద.రాము,మహిళా నాయకురాలు నాగమ్మ,కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ పూజా మహోత్సవం



**కూకట్పల్లి, సెప్టెంబర్ 17 (మీడియా టుడే ప్రతినిధి)** భాగ్యనగర్ కాలనీలోని విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశ్వకర్మ భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు, సంఘ సభ్యుల కోసం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడు భాస్కరాచారి, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సహకారంతో పూజా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు




**మంథని, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం మంథని పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జాతీయ జెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ నిజాం సంస్థానం పరిధిలో తెలంగాణ ప్రాంతం కొనసాగిందని, అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశాన్ని మరింత సుభిక్షంగా పరిపాలించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, కో-కన్వీనర్ నాంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బుడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, చిలివేరు సతీష్, నారమల్ల కృష్ణ, మణుగు కొమురయ్య, దొడ్డిపట్ల శంకర్, పార్వతి విష్ణు, అయింటి మల్లేశ్, కొరవేన సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా

# సైదాపూర్ మండల కేంద్రంలో ఘనంగా జెండా వందన




**మీడియా టుడేన్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

సైదాపూర్ మండల కేంద్రంలోతెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుచాడకొండాల్, రెడ్డిఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ , గ్రామీణ సొసైటీల దగ్గర సింగిల్ విండో ఇంచార్జ్ ఛైర్పర్సన్ కొత్త తిరుపతి రెడ్డి, వెన్నంపల్లి సొసైటీ చైర్మన్ పంతంగి రవిందర్ జాతీయ జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**మంథని సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**




పెద్దపెల్లి జిల్లా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్రం రాలేదని, తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనలో అరాచకత్వాలకు గురైందని, కేంద్ర ప్రభుత్వంలో అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా చివరి నిజాం ను తొలగించి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేశారన్నారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నిజాం నుండి తెలంగాణ ప్రాంతం స్వాతంత్రం పొందిందని తెలియజేశారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలోని దుర్మార్గాలను, తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య ఘట్టాలను, ఆపరేషన్ పోలో గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, రామకృష్ణ, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, సందీప్ బోధనేతర సిబ్బంది దుర్గరాజు, రాజు, సురేష్ ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయం



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

సైదాపూర్ మండల కేంద్రంలోని 'ప్రజా పాలన దినోత్సవం" జాతీయ జెండా ఆవిష్కరించారుసందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు జి,సునీత మండల ప్రత్యేక అధికారి జాతీయ జెండా ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో  బి యాదగిరి తాసిల్దార్ శ్రీనివాస్ సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ , వెన్క పల్లి సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి  వెన్నెంపెల్లి సింగిల్ విండో చైర్మన్ పంతంగి రవీందర్ గౌడ్ మండల విద్యాధికారి, ఏపీవో , ఏపీఎం, పీూూ,  ఎం పీ ఓ  కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలు

**పూల మాలలు వేసిన ప్రభుత్వ విప్, వేములవాడ**

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 17**

యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాలసముదాయంలో గురువారం నిర్వహించగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, బీసీ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని  విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ గా సాముల రామ్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**సూర్యాపేట / హుజుర్ నగర్, సెప్టెంబర్ 17 మీడియా టుడే :**

హుజూర్ నగర్  ఇటీవలే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సీనియర్ న్యాయవాది సాముల రామిరెడ్డి గురువారం హైదరాబాదులోని హైకోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతల  స్వీకరణ సందర్భంగా సాముల రాంరెడ్డి ప్రియ మిత్రులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, ఆర్ టి సి బి కే యు యూనియన్ అధ్యక్షులు కొమురెల్లి రాజిరెడ్డి, హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు లు హాజరై శాలువాలతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది



నారాయణ పేట, సెప్టెంబర్ 17,
మీడియా టుడే ప్రతినిధి

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమరయోధులకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ఘన నివాళులు అర్పించారు.  నారాయణ పేట కలెక్టరేట్ లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి వాకిటి  శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ మంత్రికి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.  తర్వాత పోలీసు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీతో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడు తున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులు, కళాకారులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, పోరాటాల నేపథ్యంలో అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని నిజాం రాజును కోరారని పేర్కొన్నారు. నిజాం భారత యూనియన్‌లో విలీనానికి అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలోను ప్రారంభించిందని, అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అవుతున్నట్లు నిజాం ప్రకటించారని మంత్రి వివరించారు. ఈ చారిత్రక పరిణామం వెనుక ఎంతోమంది పోరాట యోధులు, అమరవీరుల త్యాగాలు ఉన్నాయని, వారి త్యాగాల ఫలితంగానే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ ఆవిర్భవించిందని మంత్రి పేర్కొన్నారు.

# అమరుల ఆశయాలకు ప్రజాసంక్షేమ పాలనే నిజమైన నివాళి

**సూర్యాపేట జిల్లాలో రూ.2,889.66 కోట్లతో సాగునీటి పనులు - 1,39,837 ఎకరాలకు సాగునీటి ప్రయోజనం**

**రైతు, మహిళ, పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట - సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా.**

**విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విస్తృత అభివృద్ధి. - ప్రజల సంక్షేమమే ప్రజాపాలనకు కొలమానం.**

**అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి. - సూర్యాపేటను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతాం.**

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.**




**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగాలు చరిత్ర ఉన్నంతకాలం చిరస్మరణీయంగా నిలుస్తాయని, అమరుల ఆశయాలను ప్రజాసంక్షేమ పాలనగా మలచడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార--పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి, అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక మలుపు అన్నారు. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు సాగించిన పోరాటం ప్రజాస్వామ్య తెలంగాణకు పునాది వేసిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, రైతుల త్యాగాలను స్మరించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 5.81 కోట్ల ప్రయాణాలు జరిగి రూ.355.03 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. రూ.500కే గ్యాస్ పథకం కింద 4,05,898 మంది వినియోగదారులకు 6,43,088 సిలిండర్లు అందించి రూ.19 కోట్ల సబ్సిడీ జమ చేసినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 1,91,803 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.164.77 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించిందన్నారు. వానాకాలం--2026లో రైతు భరోసా కింద 2.90 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.364.08 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడించారు. రైతుబీమా కింద 739 మంది రైతుల కుటుంబాలకు రూ.36.95 కోట్లు చెల్లించామని, సన్నధాన్యానికి రూ.500 బోనస్‌గా రూ.118.41 కోట్లు అందించినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో రూ.2,889.66 కోట్లతో చేపడుతున్న వివిధ సాగునీటి పథకాల ద్వారా 1,39,837 ఎకరాలకు ప్రయోజనం చేకూరనున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం, జవహర్ జాన్‌పహాడ్ బ్రాంచ్ కెనాల్, రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకాలతో పాటు పలు ఎత్తిపోతల పథకాల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రూ.266.37 కోట్లతో చేపట్టిన 39 చెక్‌డ్యామ్‌లలో 31 పూర్తయ్యాయని తెలిపారు. విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తూ హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్లతో మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.600 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కోదాడలో సెప్టెంబర్ 19న 300కుపైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తోందని, ఆరోగ్యశ్రీ ద్వారా 23,310 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.69.40 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. రైతుకు సాగునీరు, పేదవాడికి ఆహార భద్రత, మహిళకు ఆర్థిక స్వావలంబన, యువతకు ఉపాధి కల్పించడమే నిజమైన ప్రజాపాలన లక్ష్యమని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాను సంక్షేమం, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ, జిల్లా అదన కలెక్టర్ సహా జిల్లా వివిధ శాఖల అధికారులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళీ స్థలానికి ఇంటి నంబర్

**ఇంటి నంబర్ పై పన్ను రసీదు జారీ - జిల్లెల్ల కార్యదర్శి సస్పెండ్**

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 17 :


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (W), RAJANNA SIRCILLA

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన ఉదతం కాళీ స్థలం లో ఇళ్లు లేని చోట ఇంటి నంబర్లు కేటాయించి, ఇంటి పన్ను రసీదులు జారీ చేసి, వాటిని ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ఉపయోగిం చారనే ఆరోపణలపై జిల్లెల్ల గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకరపు రవీందర్‌ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. సర్వే నంబర్ 450లో ఈ వ్యవహారంపై శాఖాపరమైన విచారణ అనంతరం చర్యలు తీసుకున్నప్పటికీ, సస్పెన్షన్ విషయం తాజాగా వెలుగులోకి రావడం స్థానికంగా చర్చనీయాం శంగా మారింది. అధికారుల ఉత్తర్వుల ప్రకారం సర్వే నంబర్ 450లో ఎలాంటి నిర్మాణాలు లేకపోయినా 2024లో ఇంటి పన్ను రసీదులు జారీ చేసినట్లు, హెచ్.నంబర్లు 6-158/1, 6-158/2కు సంబంధిం చిన పన్ను రసీదులు 26-05-2024న జారీ అయినట్లు విచారణ లో పేర్కొన్నారు. అనంతరం ఈ రసీదులను ఆస్తుల అమ్మకపు దస్తావేజుల రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో విధుల పట్ల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన అంశాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో తెలంగాణ సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో జిల్లా ప్రధాన కార్యాలయం విడిచి వెళ్లరాదని, నిబంధనల ప్రకారం జీవన భృతికి అర్హత ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో బండి రమేష్**




**బాలానగర్, సెప్టెంబరు 17 (మీడియా టుడే ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బాలానగర్ డివిజన్‌లోని మధుమోహన్ రేషన్ షాప్ వద్ద ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ కళ్యాణ్‌తో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సంద ర్భంగా బండి రమేష్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందే అవకాశం ఉంటుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, రామ్మోహన్ రావు, శివ, ప్రసన్నకుమార్, మహేందర్, ప్రకాష్ ముదిరాజ్, క్రాంతి, ముస్తఫా, రాము, పాల్గొనరావు, చంద్రావు, రమణ, సాయిభారతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభకు తరలిరావాలి



**మంథని, సెప్టెంబర్ 17 (మీడియా టుడే ):**
తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, ఆకాంక్షల సాధన కోసం నిర్వహిస్తున్న 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 27న యాదాద్రిలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యమకారుల సమస్యలు, ఆకాంక్షలపై చర్చించి, వాటి సాధనకు కార్యాచరణ రూపొందించేందుకు సభ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యమ కాలంలో నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఆధారాలు, ఉద్యమ డాటాను ప్రతి ఒక్కరూ సభకు తీసుకురావాలని సూచించారు. మంథని నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మంథని సాయికుమార్, సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శంకరయ్య పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ 76వ జన్మదినం సందర్భంగా 'మోదీ వాణి' గ్రంథావిష్కరణ



**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 17**
హైదరాబాద్,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన 'మోదీ వాణి --- సేవ ౹ సంకల్పం ౹ వికసిత భారత్' త్రిభాషా గ్రంథాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సంయుక్తంగా ఆవిష్కరించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఉదయం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్, ప్రముఖ రాజకీయ-సామాజిక విశ్లేషకుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఈ గ్రంథాన్ని సంకలనం చేశారు.ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ గత పన్నెండేళ్ల కాలంలో స్వదేశంలోనూ, విదేశాల్లోనూ చేసిన చారిత్రక ప్రసంగాలను లోతుగా పరిశీలించి, ప్రజాదరణ పొందిన ప్రామాణిక వ్యాఖ్యలు, కొటేషన్లను ఇందులో పొందుపరిచారు. మోదీ ఆలోచనలు, పాలనా దృక్పథం, జాతీయ దార్శనికతను సమగ్రంగా ప్రతిబింబిస్తూ ఆయన 76వ పుట్టినరోజు కానుకగా ఈ పుస్తకాన్ని వెలువరించారు.'మోదీ వాణి' గ్రంథ విశేషాలు:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాల నుంచి సేకరించిన ప్రామాణిక కొటేషన్లతో కూడిన సమగ్ర త్రిభాషా సంకలనం.ప్రధాని ప్రసంగించిన అసలు హిందీ వాక్యాలతో పాటు వాటి సహజమైన తెలుగు, ఆంగ్ల అనువాదాలను ఇందులో అందించారు.ప్రధాని అధికారిక ప్రసంగాలు, విశ్వసనీయ ఆధారాలను లోతుగా పరిశీలించి అంశాల వారీగా కొటేషన్లను ఎంపిక చేశారు.ప్రతి వ్యాఖ్యకు సంబంధించిన నేపథ్యం, ప్రసంగ సందర్భం, మూల వివరాలను స్పష్టంగా వివరించారు.సేవ, సంకల్పం, సుపరిపాలన, అంత్యోదయం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, యువశక్తి, రైతు సంక్షేమం, ఆత్మనిర్భర్ భారత్, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, విశ్వవేదికపై భారత నాయకత్వం వంటి విభిన్న అంశాలను ఇందులో పొందుపరిచారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతకుమార్, జయశ్రీ, కల్యాణ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, డాక్టర్ వేముల అశోక్, టి. వీరేందర్ గౌడ్, భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు గణేశ్, సీనియర్ నాయకులు శ్రీని రెడ్డి, గోపాల్ జీ, సుభాష్ చంద్ర జీ, రాణి రుద్రమ, పద్మ తదితరులతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వకర్మల ఐక్యతే సామాజిక సాధికారతకు పునాది - ఆర్. కృష్ణయ్య

## హైదరాబాద్--ఢిల్లీ 1,700 కి.మీ. మహాపాదయాత్ర ప్రారంభం

**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 17**
హైదరాబాద్, విశ్వకర్మల ఐక్యత, సాంస్కృతిక పూర్వ వైభవ పరిరక్షణ, సామాజిక సాధికారత, ఆర్థిక స్వావలంబన, రాజకీయ ప్రాతినిధ్యం లక్ష్యంగా చేపట్టిన హైదరాబాద్--ఢిల్లీ 1,700 కి.మీ. మహాపాదయాత్ర గురువారం బోరబండలోని శ్రీ విశ్వకర్మ దేవాలయం వద్ద ప్రారంభమైంది. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ విశ్వనాథుల పుష్పగిరి నేతృత్వంలో 74 రోజుల పాటు ఈ యాత్ర సాగనుంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ దేశ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. వారి శ్రమకు తగిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలతో పాటు వృత్తిదారులకు మార్కెట్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సరైన ధర, ప్రభుత్వ కొనుగోళ్లలో అవకాశాలు కల్పించాలని సూచించారు. విశ్వకర్మలను కేవలం కార్మికులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగాతీర్చిదిద్దాలనిఅన్నారు.కార్యక్రమం లో అతిథి వక్తగా పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ సంప్రదాయ వృత్తులను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయాలని అన్నారు. "టూల్‌కిట్‌తో ఆగకుండా టెక్నాలజీ, బ్రాండింగ్, ఈ-కామర్స్, మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌ను చేరుకోవాలి" అని పిలుపునిచ్చారు. విశ్వకర్మ యువత విద్య, నైపుణ్యం, పారిశ్రామికతపై దృష్టి పెట్టాలనిసూచించారు.హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు సాగుతున్న ఈ యాత్ర కేవలం 1,700 కి.మీ.



ప్రయాణం కాదు.. విశ్వకర్మల ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన, సామాజిక సాధికారత, రాజకీయ భాగస్వామ్యం కోసం సాగుతున్న చైతన్య యాత్ర" అని గుజ్జ సత్యం పేర్కొన్నారు.విశ్వకర్మల ఐక్యత వర్ధిల్లాలి.. సామాజిక న్యాయం సాధించాలి.. ఆర్థిక స్వావలంబన పెరగాలి.. రాజకీయ ప్రాతినిధ్యం బలోపేతం కావాలి అని నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవం

## చిట్యాల మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్

**భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే సెప్టెంబర్ 17**
చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జాతీయ జెండా ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, మన తెలంగాణకు రాలేదు.ఎందుకంటే అప్పుడు మనం నిజాం పాలనలో ఉన్నాం. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలపడానికి నిజాం ఒప్పుకోలేదు. రజాకార్లు గ్రామాల్లో ప్రజలను చాలా ఇబ్బంది పెట్టేవారు.అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో 1948 సెప్టెంబర్ 13 నుండి 17 వరకు సైన్యాన్ని పంపారు. కేవలం 5 రోజుల్లో నిజాం లొంగిపోయాడు.1948 సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం భారత్ లో కలిసింది. అదే రోజున మనకు నిజమైన విమోచనం స్వాతంత్ర్యం వచ్చిందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకుంటుదని అన్నారు తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన చారిత్రాత్మక రోజు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ మాజీ సర్పంచ్ లు చిలుకల



రాయకోమురు కొక్కుల సదానందం మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి సీనియర్ నాయకులు గద్దం కొమురయ్య అరెపెల్లి నర్సింహా రాములు బొంపెల్లి కిషన్ శనిగరపు మొగిలి కొక్కుల రమేష్ కోర్రి సాంబశివుడు కొర్రి మైసయ్య సరిగొమ్ముల సదయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా దినేష్ తీగల నాగరాజు కంచర్ల రాంబాబు కట్కూరి సుమన్ బలుగు నీలేష్ తదితరులు పాల్గొన్నారు

# 63 ఏళ్లుగా. ఒకే గణపతి. ఒకే గ్రామం. ఒకే విశ్వాసం!

- **వరసిద్ధి కర్ర వినాయకుడి సన్నిధిలో వేలాది మంది భక్తుల సందడి**
- **నిమజ్జనం చేయకుండా ఏటా పూజలు.**
- **తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపు**

**తానూర్ సెప్టెంబర్ 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
తానూర్ మండలం, బోసి:ఆరు దశాబ్దాలు దాటినా ఆ విశ్వాసం చెక్కుచెదరలేదు.. తరాలు మారుతున్నా ఆ సంప్రదాయం ఆగలేదు.. గణపతి ఉత్సవాల రూపురేఖలు మారుతున్నా బోసి గ్రామంలో మాత్రం 63 ఏళ్లుగా ఒకే సంప్రదాయం కొనసాగుతోంది. ఒకే గ్రామం.. ఒకే గణపతి.. ఒకే విశ్వాసం అన్న భావనతో గ్రామస్తులు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి గ్రామంలో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడి దర్శనం కోసం గణేష్ ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో బోసి గ్రామానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.బోసి గ్రామానికి ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన వరసిద్ధి కర్ర వినాయకుడి ఉత్సవాలు గత 63 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. సాధారణంగా గణేష్ ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రుల అనంతరం నిమజ్జనం చేస్తారు. అయితే బోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుడి విషయంలో మాత్రం అందుకు భిన్నమైన సంప్రదాయం కొనసాగుతోంది.63 ఏళ్లుగా ఒకే వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా ప్రత్యేకంగా భద్రపరుస్తూ, ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రుల సందర్భంగా తిరిగి పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. తరతరాలుగా గ్రామస్తులు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తుండటంతో



వరసిద్ధి కర్ర వినాయకుడు బోసి గ్రామానికి ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపుగా మారాడు.గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరుస్తున్నాయి. గ్రామంలోని ప్రజలంతా కలిసి ఉత్సవాలను నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకతగా చెప్పవచ్చు. "ఒకే గ్రామం.. ఒకే గణపతి" అనే భావనతో గ్రామస్తులు ఐక్యంగా ముందుకు సాగుతున్నారు .ఉత్సవాల నిర్వహణలో గ్రామంలోని పెద్దలు, యువత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తున్నారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు నిత్య పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణపతి సన్నిధిలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా బోసి గ్రామంలో భక్తుల సందడి కనిపిస్తోంది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా గ్రామానికి చేరుకుంటున్నారు. వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కొందరు భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.భక్తుల రాకతో ఆలయ పరిసరాలు, గ్రామ వీధులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి. గణపతి నామస్మరణతో పరిసర ప్రాంతాలు మారుమోగుతున్నాయి. భక్తుల రద్దీ పెరుగుతున్న కొద్దీ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.బోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుడికి తెలంగాణ ప్రాంతంతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోనూ ప్రత్యేక విశ్వాసం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో గణేష్ ఉత్సవాల సమయంలో సరిహద్దు ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో బోసి గ్రామానికి చేరుకుంటున్నారు.ఏటా స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటం ఈ క్షేత్రానికి ఉన్న ప్రత్యేకతను తెలియజేస్తోంది. స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో బోసి గ్రామం పండుగ శోభను సంతరించుకుంటోంది.బోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుడి ఉత్సవాల్లో ప్రధాన ప్రత్యేకత నిమజ్జనం లేకపోవడమే. ఆరు దశాబ్దాలకు పైగా ఒకే వినాయకుడిని భద్రపరుస్తూ ప్రతి ఏడాది పూజలు నిర్వహించడం అరుదైన సంప్రదాయంగా నిలుస్తోంది.ప్రతి ఏడాది ఉత్సవాల సమయం రాగానే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను ప్రారంభిస్తారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సంప్రదాయం తమ పూర్వీకుల నుంచి కొనసాగుతూ వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు.63 ఏళ్ల కాలంలో బోసి గ్రామంలో ఎన్నో మార్పులు వచ్చినా వరసిద్ధి కర్ర వినాయకుడిపై గ్రామస్తుల విశ్వాసం మాత్రం కొనసాగుతూనే ఉంది. అప్పటి తరం నుంచి నేటి తరం వరకు స్వామివారి ఉత్సవాలను కొనసాగిస్తూ వస్తున్నారు.పూర్వీకులు ప్రారంభించిన సంప్రదాయాన్ని నేటి తరం కూడా అదే భక్తిశ్రద్ధలతో కొనసాగించడం గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. చిన్నారులు, యువత, పెద్దలు అందరూ ఉత్సవాల్లో భాగస్వాములవుతూ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.వరసిద్ధి కర్ర వినాయకుడి కారణంగా బోసి గ్రామానికి ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపు ఏర్పడింది. గణేష్ ఉత్సవాల సమయంలో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు గ్రామానికి రావడంతో స్థానికంగా పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారుతోంది.ఒకే గణపతిని నిమజ్జనం చేయకుండా 63 ఏళ్లుగా పూజిస్తూ రావడం భక్తులను ఆకర్షిస్తోంది. ఈ సంప్రదాయం గురించి తెలుసుకున్న ఇతర ప్రాంతాల భక్తులు కూడా స్వామివారి దర్శనానికి ఆసక్తి చూపుతున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గణేష్ మండలి సభ్యులు, గ్రామ పెద్దలు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలపై దృష్టి సారిస్తున్నారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తున్నారు.ఉత్సవాల సమయంలో గ్రామంలో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా గ్రామస్తులు సహకరిస్తున్నారు. భక్తులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు.బోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుడి ఉత్సవాలు కేవలం గణేష్ పండుగకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామస్తుల ఐక్యత, భక్తి, సంప్రదాయ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఒకే గణపతిని ప్రతిష్ఠించి గ్రామమంతా కలిసి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా ఐక్యతను చాటుతున్నారు.వివిధ కుటుంబాలు, వర్గాలకు చెందిన ప్రజలు కలిసి ఉత్సవాల నిర్వహణలో పాల్గొనడం గ్రామంలో సోదరభావాన్ని పెంపొందిస్తోంది. పండుగ సందర్భంగా చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొంటుండటంతో గ్రామంలో సందడి నెలకొంది.తమ పూర్వీకులు ప్రారంభించిన ఈ 63 ఏళ్ల సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాలన్నదే గ్రామస్తుల ఆకాంక్ష. వరసిద్ధి కర్ర వినాయకుడి ప్రత్యేకతను కాపాడుకుంటూ రాబోయే తరాలు కూడా ఇదే భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించాలని వారు కోరుకుంటున్నారు.63 ఏళ్లుగా నిమజ్జనం లేకుండా ఒకే వినాయకుడికి పూజలు నిర్వహిస్తూ వస్తున్న బోసి గ్రామ సంప్రదాయం.. గ్రామస్తుల విశ్వాసానికి, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతి గణేష్ ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలిరావడం ఈ సంప్రదాయానికి ఉన్న ప్రత్యేకతను తెలియజేస్తోంది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, గణేష్ మండలి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఉపసర్పంచ్, వి.డి.సి. అధ్యక్షుడు, గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములవుతున్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17 (మీడియా టుడే):**
జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. దేశం, రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను బీర్ల అయిలయ్య వీక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా కళాకారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలు, సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే విధంగా ప్రజా పాలన కొనసాగుతోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొంతం నరసయ్య కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ జనగాం ఉపేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన కొంతం నరసయ్య వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి వారి కుటుంబానికి 50కిలోల బియ్యం సహాయం చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్నంది భాస్కర్ 3000 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి ఉప సర్పంచ్ గాజుల దశరథ కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు యాదవ్ మాజీ సర్పంచ్ గాజుల నరసయ్య మాజీ సర్పంచ్ పిల్లమరి శంకరయ్య ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దార బాలస్వామి గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి లక్ష్మయ్య వార్డ్ నెంబర్ అచ్చిన బిక్షపతి మాజీ వార్డ్ మెంబర్ కొంతం వెంకటేష్ కొంతం మల్లయ్య కొంతం బాలరాజ్ కొంతం స్వామి కొంతం బాల నరసింహ కట్కూరి రవి బండి మల్లేష్ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాదపాక కిష్టయ్య గ్యాదపాక మల్లేష్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బరపట్టి నర్సింగ్ ఉపాధ్యక్షులు కాన్రాజ్ కరుణాకర్ ఎండి ఇమ్రాన్ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరించి జాతీయ గీతాలాపన

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేశ్, వార్డు మెంబర్లు తుమ్మల మహేందర్ రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి, కొన్న శైలజా,పంచాయతీ కార్యదర్శి ఎన్ శిరీష, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, విబిజీ రామ్ జి ఏఫ్ఏ నోముల రవిందర్ రెడ్డి,అశాకార్యకర్త రాచమల్ల రజిత, మాజీ సర్పంచ్ కొన్న కిష్టయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్ తోట్పునూరి అంజయ్య గౌడ్, నాయకులు కౌకుంట్ల మదుసూధన్ రెడ్డి, బొంత మల్లయ్య,అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్, మేడోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఆయా మండల కార్యాలయాల అధికారులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా మండలాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు వద్ద తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయా కార్యాలయాల అధికారులు. ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసిన ఎంపీడీఓ ,కార్యాలయం సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములు నాయక్, సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, విబిజీ రామ్ జీ ఏపీఓ బి రమేష్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు ఏ మల్లేశం, జె యాదిరెడ్డి, డి నిర్మలా, ఎంపీడీఓ మరియు విబిజీ రామ్ జీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కంచర్ల సంజీవరెడ్డి స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కంచర్ల సంజీవరెడ్డి స్థూపానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో నిజాం నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో కంచర్ల సంజీవరెడ్డి ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ పోరాటంలో భూమి బుక్తి, దున్నేవాడికే భూమి కావలని , వెట్టిచాకిరి రద్దు కావాలని జరిగిన పోరాటంలో చాలా మంది అమరవీరులయ్యారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్పూర్తితో ప్రతి ఏటా సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు జరుగుతున్న సాయుధ పోరాట వారోత్సవాలలు సాయిధ పోరాట వీరులను గుర్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ పోరాట యోధులు బత్తిని యాదగిరికి మరియు కంచర్ల సంజీవరెడ్డి సతీమణి సుమతమ్మకి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జెల్ది రాములు, బత్తిని లింగయ్య, మరిపల్లి రాములు, భాష బోయిన సర్వయ్య, కంచర్ల విద్యాసాగర్, సుధగాని ఆగయ్య, బుర్ర సిద్దయ్య, వెంకటయ్య, కొమ్ము రామ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందినీ సన్మానిచ్చిన తుమ్మల మురళీధర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది కూరెళ్ల కిష్టయ్య, మేడే యాదయ్య, కలవాల లక్ష్మయ్య, రాగటి శ్రీను, మామిడి లక్ష్మయ్యలను గ్రామానికి అందించిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి సేవలను అభినందించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, గజరాజు కాశీనాథ్, బండారి సత్యనారాయణ, మల్లారెడ్డి లక్ష్మణ్,పొడుగు వెంకటేష్, వెంకటయ్య, సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

## ఆత్మకూరు( ఎం)లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బల ఇంద్రారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి, గుర్రం చైతన్య, నాగం సత్తిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోరుపల్లి మల్లారెడ్డి, కోరే లక్ష్మణ్, బీజేపీ నాయకులు మజ్జిగ నరేశ్ (ఉప సర్పంచ్) , బండారి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు పరకాల రాంబాబు, బూత్ అధ్యక్షులు పొడుగు వెంకటేశ్, లోడి వెంకటయ్య ,బబ్బూరి శివలింగం, భాష బోయిన లింగయ్య జక్క కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మావ తండా మామ రాజ్ విశ్వాసం
## గిరిజనులకు కల్పించిన ఘనత కేసీఆర్ దే

**కేసీఆర్ కి ధన్యవాదాలు అంటూ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన తండాలవాసులు**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కెసిఆర్ కి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అన్ని తండాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోవింద్ తండాలో గొంగిడి సునిత మహెందర్ రెడ్డి పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తండావాసులకు శుభ దినం కాబట్టి గిరిజనులకు 6% రిజర్వేషన్ ని 10% పెంచిన ఘనత కెసిఆర్ ది అందుకే ప్రతి తండాలో కేసీఆర్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన తండాలలో సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా గురువారం రోజు గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గోవిందు తండా గ్రామపంచాయతీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్న గౌరవ కేసీఆర్ గిరిజనులు కూడా ఆర్థికంగా, సామాజికంగా అత్యున్నత స్థాయికి ఎదగాలనే ఆకాంక్షతో 6 శాతం రిజర్వేషన్లు 10 శాతానికి పెంచడమే గాక మంచి విద్యను అందించాలని 92 గురుకుల పాఠశాలలు ప్రత్యేకంగా ఎస్టీ బాలురకు, బాలికలకు ఏర్పాటు చేసి అదే విధంగా విదేశీ విద్య కాంక్షించిన 237 విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఘనత కేసీఆర్ ది. అంతేకాకుండా తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, తండాల అభివృద్ధికి కావాల్సినంత నిధులు సమకూర్చడమే కాకుండా ఎస్టీలు ఎదగాలనే ఉద్దేశంతో రిజర్వేషన్లు కల్పించి ముఖ్యంగా తండాలలో ఉన్న నాయకత్వానికి వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా ఒక గొప్ప అవకాశం, "మావ తండా మామ రాజ్" అనే ఒక విశ్వాసం గిరిజనులకు కల్పించిన ఘనత కెసిఆర్ ది. పోడు భూములకు పట్టాలిచ్చి వెంటనే వారికి కూడా రైతుబంధు అమలు చేసి, మిషన్ భగీర పథకం ద్వారా ప్రతి తండాలో ఇంటింటికి నల్ల ద్వారా నీళ్లు ఇచ్చి ఆడపడుచులను ఆదుకోవడమే కాకుండా ఆడపిల్ల పెళ్లికి కల్యాణ లక్ష్మి, అమ్మ ఒడి పథకం, కెసిఆర్ కిట్టు ద్వారా తాండ ఆడబిడ్డలకు గొప్ప గౌరవం దక్కింది అంతేకాకుండా తండాలలో ఎక్కువ వరకు మైనర్ బాలికలకు పెళ్లిళ్లు చేయటం వల్ల భవిష్యత్తు తరాలు అనారోగ్యంగా ఉంటాయని కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు పెళ్లి చేస్తేనే పథకం వర్తిస్తుంది అందువల్ల తాండాలలో కూడా మైనర్ బాలికల వివాహాలు ఆగిపోయాయి. భూమిని నమ్ముకుని బతికే తాండవాసులకు రైతుబంధు పథకమే గాక గిరిజన వికాసం పథకం ద్వారా సాగులో లేని భూమిని సాగులోకి తీసుకొచ్చి వారి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశారు అదేవిధంగా మోటార్ వాహనాలు నడుపుకునే యువతకు పూర్తి సబ్సిడీ మీద వాహనాలు అందించే ఉపాధి అవకాశాలు కల్పించారు. లంబాడాలకు ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని కూడా అధికారికంగా నిర్వహించి గౌరవాన్ని పెంచారు, అదేవిధంగా గిరిజనులు జరుపుకునే జాతరలను కూడా అధికారికంగా నిర్వహించారు. నాగోబా జాతర, మేడారం జాతర, జంగూబాయ్ జాతర్లని అధికారికంగా పూర్తి ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించారు. మన గిరిజన అభ్యున్నతికి కృషి చేసిన కేసీఆర్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేసిన తాండవాసులందరికి పండగ చేసుకుంటున్నందుకు కేసీఆర్ కి పాలాభిషేకం చేసినందుకు మీకు అందరికీ ప్రత్యేకంగా నా ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొలగాని వెంకటేష్ గౌడ్,సింగల్ విండో మాజీ చైర్మన్ గూదె బాల నరసయ్య మండల నాయకులు జూపల్లి భరత్ మాజీ ఎంపీటీసీ పాచ్య నాయక్ , మాజీ మార్కెట్ డైరెక్టర్ లింగా నాయక్ , గోవింద్ తండా గ్రామ ఉపసర్పంచ్ బీకు నాయక్, మాజీ సర్పంచ్ సక్కుబాయి, జైపాల్ నాయక్, అనిత మహిళ అధ్యక్షురాలు, నరేష్ నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, జమ్మి చెట్టు నాటిన తుమ్మల మురళీధర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరులోని సాయిబాబా ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ పేరు మీద అర్చన చేయించి, అనంతరం ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టును నాటారు.ఈ సందర్భంగా తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ జన్మదినాన్ని దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నామని తెలిపారు. 25 ఏళ్ల ప్రజాసేవలో దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, జాతీయ భద్రతకు మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై తన ప్రతిష్ఠను మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీకి సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, ఆయన నాయకత్వంలో భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య బిజెపి కార్యవర్గ సభ్యుడు బొబ్బ ల ఇంద్రారెడ్డి , గుర్రం చైతన్య నాగం సత్తిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ మండల ప్రధాన కార్యదర్శులు గోరుపల్లి మల్లారెడ్డి, కోరే లక్ష్మణ్ మజ్జిగ నరేష్( ఉపసర్పంచ్) బండారి సత్యనారాయణ భూత్ అధ్యక్షులు పొడుగు వెంకటేష్ లోడి వెంకటయ్య, భాష బోయిన లింగయ్య, జక్క కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో మరో భూ పోరాటాలకు సిద్ధం కావాలి

## భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదే - ములకలపల్లి రాములు




**కోదాడ, సెప్టెంబర్ 17 (మీడియా టుడే)–:** దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు గురువారం కోదాడ సుందరయ్య భవన్లో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వల్లనే దేశంలో భూ సంస్కరణల చట్టం అమల్లోకి వచ్చిందని నాడు తెలంగాణలో లక్షల ఎకరాల భూములు వంచన చరిత్ర కమ్యూనిస్టులకు ఉన్నది అని ఆయన అన్నారు కానీ నేడు పాలకవర్గాలు భూములు స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పెట్టుబడిదారులు అక్రమంగా అప్పగిస్తున్నారని భూ అమ్మకాల ద్వారా రాష్ట్ర ఖజానాను భర్తీ చేస్తున్నారని ఆయన విమర్శించారు భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని ఆయన విమర్శించారు సాయుధ పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరో భూపోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు కెసిఆర్ అయినా రేవంత్ రెడ్డి అయిన వీరు బూర్జువా భూస్వామ్య ప్రతినిధులని పేదలకు భూములు పంచే ఆలోచన ఈ పాలకులకు లేదని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూమి ఎన్ని ఉన్నాయో ప్రభుత్వం లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు పేదోడు ఆక్రమించుకున్న భూములకు తక్షణం పట్టా హక్కులు ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ సిపిఎం సీనియర్ నాయకులు జట్టుకొండ బసవయ్య ప్రముఖ న్యాయవాది ఉయ్యాల నరసయ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జంగంపల్లి సాయికుమార్ చిలుకూరు మండల పార్టీ కార్యదర్శి నాగాటి రాములు పట్టణ కమిటీ సభ్యులు కుక్క డప్పు నలిని ఎస్.కె రహిమాన్ జి మరియన్న, గంట నాగరాజు జగ్గపల్లి శ్రీను, వి రాముడు, ఎం రామారావు, తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటూ చేపట్టిన పాదయాత్ర కు స్వాగతం పలికిన జగ్గారెడ్డి

**రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్న హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు ను సంగారెడ్డి లో ఘనంగా సన్మానించిన జగ్గారెడ్డి**

**పాదయాత్ర అడుగడుగునా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**దేశం కోసం రాహుల్ కుటుంబం చేసిన త్యాగాలను సామాన్య ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయం**

**దేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మన ముందున్న లక్ష్యం**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో , సెప్టెంబర్ 17.**

ఇప్పటికే 4 రాష్ట్రాల్లో 1590 కిలోమీటర్లు నడిచి వేలాది మందిని స్వయంగా కలిశారు.. కాశ్మీర్ కు చేరుకునే వరకు లక్షల మందిని కలుస్తారుపాదయాత్ర పూర్తికాగానే వెంకటేశ్వర్లును తీసుకెళ్లి స్వయంగా నేనే రాహుల్ గాంధీని కలిపిస్తానుకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో ఒంగోలుకు చెందిన ఏపీ హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు చేపట్టిన పాదయాత్ర గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాదయాత్రకు స్వాగతం పలికి, పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నది దేశం లోని సామాన్య ప్రజలందరి అభిప్రాయం అని, అదే వెంకటేశ్వర్లు పాదయాత్ర లో సైతం వ్యక్తం అవుతుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. వెంకటేశ్వర్లు ఇప్పటివరకు నాలుగు రాష్ట్రాల మీదుగా సుమారు 1,590 కిలోమీటర్ల మేర పాదయాత్ర పూర్తి చేశారని తెలిపారు. తన ప్రయాణంలో భాగంగా హోటళ్లు, రహదారుల వెంట ఉన్న టీ స్టాళ్లు, పొలాలు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో సామాన్య ప్రజలను కలుసుకుంటూ వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 30 వేల మందిని కలిసిన వెంకటేశ్వర్లు తన పాదయాత్ర అనుభవాలను తనతో పంచుకున్నారని జగ్గారెడ్డి తెలిపారు. దేశ ప్రజలతో మాట్లాడినప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోందని వెంకటేశ్వర్లు చెప్పారని అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన ఈ పాదయాత్ర మొత్తం సుమారు 4,500 కిలోమీటర్ల మేర కొనసాగుతుందని, ఈ ప్రయాణంలో రెండు లక్షలకు పైగా ప్రజలను కలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు జగ్గారెడ్డి వివరించారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలు, దేశం కోసం ఆయన కుటుంబం చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ వెంకటేశ్వర్లు ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టారని పేర్కొన్నారు. పాదయాత్ర పూర్తయిన అనంతరం వెంకటేశ్వర్లును స్వయంగా తీసుకెళ్లి రాహుల్ గాంధీని కలిపిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

# ఘనంగా నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు తెలంగాణ విమోచన దినోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 17:రామన్నపేట,ప్రతినిధి**

బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రామన్నపేట సుభాష్ సెంటర్లో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగిరేయడం జరిగింది అలాగే భారతదేశ చరిత్రను నలుమూలల వ్యాపింపజేస్తూ భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయడం లక్ష్యంగా పెట్టుకొని భారతదేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ అవినీతి రహిత పాలనని అందిస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య,బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ ,జెల్లా లక్ష్మీనారాయణ,మన్యం పద్మా రెడ్డి,రాపోలు స్వామి,శనగొండ భిక్షమాచారి,భాస్కర చారి,సురవి హరిబాబు, జనరల్ సెక్రటరీ జంగిలి సత్యనారాయణ ,బెజ్జంకి శివకుమార్ చారి, ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్,బట్టే రమేష్, కార్యదర్శులు గన్నేబోయిన మధు, బాతుక నరేష్,రేపాక లింగస్వామి,ఏనూతుల సురేష్,మచ్చ మహేష్, బాతుక సైదులు, తిరుమలేష్,పెండెం శ్రీను, ఘాట్కా శ్రీను,భువనగిరి వెంకటేష్ ,పోతుగని ప్రకాష్, కైరంకొండ సంతోష్, సురివి శేఖర్,బండమీది సుధాకర్,గురుకు సైదులు, గాదె మల్లయ్య, గాదే సైదులు,ఎర్రబోయిన వెంకటేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు విమోచన కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యపడింది

## డిసిసిబి మేకల,ధనియాకుల

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**

ఖమ్మం : ఆనాడు నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17న ఆంధ్ర పాలకుల నుండి 2014 జూన్ 2న తెలంగాణకు విముక్తి కలిగించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ఈ విషయం ఎవరూ కాదనలేని నగ్నసత్యమని, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొండాయిగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆవరణం లోతెలంగాణ విమోచన దినోత్సవం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ నిజాం సంస్థానం మాత్రం నిరంకుశంతో భారత ప్రభుత్వంలో కలవకుండా, నిరంకుశత్వంతో తన రౌడీ మూక రజాకారులతో తెలంగాణ ప్రజలపై అనేక హింసలకు పాల్పడటం జరిగిందని, ఎదురు తిరిగినందుకు నిర్దాక్షిణ్యంగా బైరాన్ పల్లి లో 1000 మందిని ఒకేసారి ఉరి తీయడం జరిగిందని, మహిళలను నగ్నంగా గ్రామాల్లో పరిగెత్తించారని, చెట్లకు వేలాడదీసి కింద మంటలు పెట్టే వారిని, వెట్టి చాకిరి ద్వారా పన్నులు వసూలు చేసి నిజాం నవాబు భోగభాగ్యాలు అనుభవించే వారని, ఇలాంటి కృత్యాలను చూసి సాయుధ తెలంగాణ కమ్యూనిజం, ఆర్య సమాజ్ లాంటి సంస్థలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేయడం జరిగిందని, ఆ పోరాటంలో భాగంగా దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, షేక్ బందగి మరియు కవులు కళాకారులను కాల్చి వేయడం జరిగిందని తెలిపారు. ఇంతటి అకృత్యాలు చూసి నాటి నెహ్రూ ప్రభుత్వంలోని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి నిజాం కోరలను ఊడదీసి భారత ప్రభుత్వంలో తెలంగాణను విలీనం జరిగిందని, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థులు నేలకొరిగారని, కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రాలో రాజకీయమనుగడ ఉండదని తెలిసికూడా, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ చేసిన త్యాగంతో, ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు లభించాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని, మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు, కొమ్మినేని శ్రీనివాసరావు, అయితనమైన విఠల్ రావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, శీలం పుల్లయ్య, అయితన బోయిన నాగేశ్వరరావు, అంబడిపూడి వెంకటయ్య, దండగల దేవేంద్ర, సిబ్బంది షేక్ సలీం, బోడ రమేష్, ధనియాకుల రామారావు మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రోగి భద్రత దినొచ్చవం

నారాయణఖేడ్ ప్రపంచ రోగి భద్రత దినొచ్చవం పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ నిర్వహించినారు నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్ ఎం డాక్టర్, వైద్య సిబ్బంది సమక్షంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రభాకర్, రాయికోడ్ మండల అధ్యక్షులు కే శ్రీనివాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పండ్ల పంపిణీ చేసినారు



# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పాలడుగులో జాతీయ పతాక ఆవిష్కరణ

**మోత్కూర్ మండల బీజేపీ అధ్యక్షులు గుదే**

**మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. వారి త్యాగాలను, ధైర్యసాహసాలను నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచేలా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు ఆళ్ల శివప్రసాద్, ముక్కామల గణేష్, బీజేపీ నాయకులు బరిగల శేఖర్, కందికట్ల అజయ్, ఎడ్ల సునీల్, ముక్కాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్లెర్లలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు పొడుగు వెంకటేశం

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఎగురవేశారు . అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు . ఈ సందర్భంగా బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ పల్లెర్ల గ్రామ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుర్రం చైతన్య , ఎదుళ్ల మల్లారెడ్డి , బిజెపి మండల ఉపాధ్యక్షులు లోడి బద్రి గౌడ్ , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోరిపల్లి మల్లారెడ్డి , బిజెపి నాయకులు సోలిపురం నర్సింహారెడ్డి , వార్డు సభ్యులు ఆంబోజు కృష్ణ , లోడి మణికాంత్ గౌడ్ , బిజెపి నాయకులు పాలెం నర్సింహారావు , కొల్లోజు శోభన్ బాబు , లోడి వెంకన్న గౌడ్ , రావుల కృష్ణమూర్తి గుప్తా , పొడుగు సత్యనారాయణ , పొన్నగాని మల్లయ్య గౌడ్ , వస్తుపుల పాపయ్య , బిజెపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం అధ్యక్షతన సమావేశం

**చెక్కు పవర్ సభ్యులుగా చేనేత సహకార సంఘం డైరెక్టర్ గుర్రం మల్లేశం**


**ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు17 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవనంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు అందరూ కలిసి చెక్ పవర్ సభ్యులుగా చేనేత సహకార సంఘం డైరెక్టర్ గుర్రం మల్లేషం ని ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా చెక్ పవర్ సభ్యులుగా నియామకం అయిన డైరెక్టర్ గుర్రం మల్లేషం మాట్లాడుతూ నాకు సహకరించి నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన అధ్యక్షులు పొడుగు వెంకటేశం కి , ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం కి , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ కి , కోశాధికారి సాయిని పురుషోత్తం కి , సంఘ డైరెక్టర్లు వట్నాల వెంకటేష్ కి , జంజీరాల సోమయ్య కి , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు కి , రాపోలు శ్వేత వెంకటేష్ కి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు .చేనేత సంఘ అభివృద్ధి కోసం , చేనేత కళాకారుల సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు .

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగించుకోవాలి- శరబశ్వరరావు

**కోదాడ ,సెప్టెంబర్ 17 (మీడియా టుడే)–:**



కోదాడ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 19న కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి విద్యా నిలయం ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శరబశ్వరరావు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో సుమారు 200 నుంచి 250 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఐటీఐ అర్హతలు కలిగిన అభ్యర్థులకు కంపెనీ ప్రతినిధులు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన ధ్రువపత్రాలతో పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యోగాలు సాధించాలనిశ వారు పిలుపునిచ్చారు.

# పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేత



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 17:**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో పారిశుధ్య కార్మికులకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గంగుల శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో గురువారం సబ్బులు, సర్ఫ్, కొబ్బరి నూనె వంటి నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సతీష్, సర్పంచ్ తలారి నాగమణిలు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని నిత్యవసర వస్తువులు అందించిన శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రణయ్ రెడ్డి, నాయకులు తలారి రాజేష్, ఇల్లెందుల శ్రీనివాస్, ఏఎన్ఎంలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 17:**
రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ నాగార్జున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వకర్మ భగవానుడిని సృష్టికి మూలకర్తగా, శిల్పకళ, వాస్తుకళ, చేతివృత్తులకు ఆద్యుడిగా భావిస్తూ విశ్వబ్రాహ్మణులు ప్రతి సంవత్సరం జయంతి వేడుకలను నిర్వహిస్తారని సంఘ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానాల వెంకటి, కొమరోలు వెంకట్రాములు, మానాల శ్రీహరి, పాలిక రవీందర్, పిప్పోజీ మహేందర్ బాబు, గట్టుపల్లి నరేష్ కుమార్, చింతల అజయ్ కుమార్, శ్రీగద్దె రాజు, గట్టుపల్లి రమేష్ కుమార్, ఇమ్మడి విజయ్ కుమార్, సంకోజి అశోక్, కుంబోజి కిషన్, గొల్లపల్లి వెంకటరమణ, కుంబోజి రవి, కొడిమ్యాల భాస్కర్, మచ్చ నారాయణ, మూటకాడి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మృణ్మయ పూజ కార్యక్రమం



**రాయికల్- మీడియా టుడే-సెప్టెంబర్ 17:**
రాయికల్ పట్టణంలోని విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మృణ్మయ పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితులు గణపవరపు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ మృణ్మయ అంటే మట్టితో చేసినది, పూజ అంటే దైవాన్ని ఆరాధించడం. ఈ సంప్రదాయంలో ముందుగా మట్టితో శివలింగాన్ని తయారు చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. అనంతరం అదే మట్టి సంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహ రూపాన్ని సంతరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుడుతుంది. ఉత్సవాలు ముగిసిన అనంతరం నిమజ్జనం ద్వారా మట్టి తిరిగి ప్రకృతిలో కలుస్తుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం మరియు యువజన సంఘం సభ్యులు విగ్రహ దాతలు బాలే శేఖర్, జయశ్రీ, బాలే నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో గిరిజన తండాలలో కె.సి.ఆర్‌కీ పాలాభిశేకం



గత బి.ఆర్.యస్ ప్రభుత్వంలో అప్పటి తెలంగాణా తొలి ముఖ్యమంత్రి గౌ. శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కే.సీ.ఆర్) గారి ఆధ్వర్యంలో గిరిజనులకు గా రిజర్వేషన్ 6% నుండి 10% కి పెంచడంతో పాటు తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడం లాంటి గుర్తు చేసుకుంటూ గత బి.ఆర్.యస్ ప్రభుత్వంలోనే గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసరని గిరిజన నాయకులు అన్నారు.మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు మంచి రోజులు రావాలన్న, అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనా కెసిఆర్ తోనే సాధ్యమన్నారు.రాయికల్ మండలంలోని గిరిజన గ్రామాలు మరియు తండాలలో కే.సి.ఆర్ గారి చిత్ర పటానికి పాలాభిశేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మరియు బి.ఆర్. యస్ శ్రేణులు పాల్గొన్నారు...

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు17(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొట్లాడిన అమరవీరుల త్యాగాలు సెప్టెంబరు17 తేదీన తెలంగాణ భారతదేశంలో విలీనమైందని తెలిపారు. అలాగే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాల వల్ల ఈరోజు తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మండల కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దీగోజు నరసింహ చారి మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్ పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం గౌడ్, జట్ట ధనుంజయ శ్రీరాముల భావన ఋషి సూగురి హరిబాబు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్ మరియు అనుబంధ సంఘాలు నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మల పాత్ర అనిర్వచనీయం

**- ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 17:**
ఉప్పల్ బాగాయత్ లోని తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మలు కేవలం సృష్టికర్తలే కాదు... నవనాగరికత, ప్రగతి చోదకులు అని వర్గాలకు, ఉత్పత్తి కులాలకు ఆరాధ్య దైవం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడు మారుతున్న కాలానికి అనుగుణంగా చేతివృత్తుల్లో సాంకేతిక నైపుణ్యం, వ్యాపార మెళకువలు పెంచుకోవాలి. రాజకీయ చైతన్యంతోనే శాసన నిర్మాణంలో భాగస్వామ్యం, హక్కుల సాధన సాధ్యం.సృష్టి నిర్మాణానికే కాక నవనాగరికత, ఆధునిక ప్రగతికి విశ్వకర్మలే ఆద్యులని, సబ్బండ వర్గాలకు, సమస్త ఉత్పత్తి కులాలకు విశ్వకర్మ భగవానుడే మూలకారకుడని తెలంగాణ శాసనమండలి సభ్యులు డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం / వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసోజు శ్రవణ్ కీలక అంశాలను ప్రస్తావించారు:సృష్టికి మూలకారకులు: బ్రహ్మ ఆలోచన చేస్తే, ఆ ఆలోచనకు క్రియారూపం ఇచ్చి, జీవం పోసి సృష్టిని నిలబెట్టిన మహోన్నతుడు విశ్వకర్మ భగవానుడు. బంగారం, లోహం, చెక్క, శిల్పం, వస్త్రం ఇలా ఏ ఉత్పత్తి రంగమైనా సృష్టికి జీవం పోసింది విశ్వకర్మలేనని, సమాజంలోని సమస్త ఉత్పత్తి కులాలకు ఆయనే ఆరాధ్య దైవమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మల పాత్ర అనిర్వచనీయం: తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకులు, బరిశెలు తయారు చేసి పోరాటానికి ఆయుధాలు సమకూర్చిన ఘనత విశ్వకర్మలదేనని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో 'తెలంగాణ జనసభ' ద్వారా వెయ్యికి పైగా సభలు పెట్టి ఉద్యమించిన మారోజు వీరన్న, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, ప్రాణత్యాగం చేసిన అమరుడు కాసోజు శ్రీకాంతాచారి, ఉద్యమంలో కీలకంగా నిలిచిన సిరికొండ మధుసూదనాచారి వంటి విశ్వకర్మ బిడ్డల పాత్ర ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు వృత్తులపై దాడి -- వ్యాపార మెళకువల ఆవశ్యకత: మార్కెట్ ఎకానమీ, సాంకేతిక మార్పుల వల్ల ఒకప్పుడు సమాజాన్ని శాసించిన విశ్వకర్మలు నేడు యాచన చేసే దుస్థితికి చేరడం బాధాకరం'మన్నారు. టాటాలు, బిర్లాల వంటి బహుళజాతి సంస్థల వ్యాపార ధోరణి వల్ల పుస్తెమెట్టెల నుంచి కలప పనుల దాకా సంప్రదాయ చేతివృత్తులన్నీ దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో 'కుబుసం' చిత్రంలో గోరేటి వెంకన్న రాసిన 'పల్లె కన్నీరు పెడుతుందో' పాట నాటి పరిస్థితి నుంచి నేటికీ గ్రామీణ చేతివృత్తుల బతుకుల్లో పెద్ద మార్పు రాలేదని గుర్తుచేశారు.విద్యతో పాటు విత్తం, రాజ్యాధికారం: విశ్వకర్మల వద్ద అపారమైన నైపుణ్యం, విద్య ఉన్నప్పటికీ, దానిని వ్యాపారంగా మార్చే యుక్తిని అలవర్చుకోవాలని



పిలుపునిచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని స్వయంగా పెద్ద వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యకు విత్తం (ఆర్థిక శక్తి) తోడవ్వాలని, ఆ ఆర్థిక బలం రాజకీయ అధికారంగా మారినప్పుడే మన సమస్యలకు మనమే చట్టాలు చేసుకోగలమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో ఉన్న నాయకులు రాబోయే రోజుల్లో శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బాణాల నారాయణాచారి, ప్రధాన కార్యదర్శి నాగారం భాస్కరాచారి, కోషాధికారి మహేశ్వరం వేణుగోపాలాచారి, బీసీ ఉద్యమ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, భవన నిర్మాణ దాతలు బ్రహ్మశ్రీ జి.ఆర్. సూర్యరాజు, కుందారం గణేశాచారి, వేములవాడ మదన్మోహన్, బొడ్డుపల్లి సుందర్, వెంజమూరి రాఘవాచారి, బొడ్డుపల్లి రవి ప్రశాంతాచార్య, రాగిపల్లి రవీంద్రాచారి, ఎర్రోజు వేణుగోపాల్, దానకర్ణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 17:**
రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగార్జున, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందని, అందుకే ఈ రోజును ప్రజా పాలన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా జరుపుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఎంపీవో సుష్మా, ఏపీవో దివ్య, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంతోనే ప్రజా పాలన మరింత విజయవంతం**

**విశ్వకర్మ జయంతి సందర్భంగా కార్మిక, ఉద్యోగ సోదరులకు శుభాకాంక్షలు**

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**



ఖమ్మం : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న అప్పటి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం వంటి విలువలను కాపాడుతూ ప్రజలకు బాధ్యతాయుతమైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన కర్తవ్యమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వం కనిపించే ముఖం ఉద్యోగులేనని, ప్రతి పౌరుడిని గౌరవిస్తూ వారి సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం ప్రజా పాలనలో కీలక అంశాలని గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించేందుకు టీఎన్జీవోస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమైతే వారు మరింత ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అన్నారు.ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశ నిర్మాణంలో తమ శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతతో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు, శిల్పులు, చేతివృత్తిదారులు, సాంకేతిక నిపుణులు మరియు ఉద్యోగ సోదరులందరికీ గుంటుపల్లి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రమకు గౌరవం, నైపుణ్యానికి గుర్తింపు, కార్మికుల సంక్షేమం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు.టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి శ్రీ కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఉద్యోగి ప్రజాసేవ పట్ల తన బాధ్యతను గుర్తించుకొని సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నాయకత్వం, ఉద్యోగులు ఐక్యంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టబద్ధమైన మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ నాయకులు యర్ర రమేష్, శ్రీధర్ సింగ్, తాళ్లూరి శ్రీకాంత్, గుర్రం శ్రీనివాసరావు, కోటపాటి రుక్మారావు, నెల్లూరి విజయ, మున్సిపల్ జేఏసీ చైర్మన్ జి. శ్రీనివాసరావు, కన్వీనర్ బుర్రి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఫోరం ఎ. సుధాకర్, కె. వెంకటలక్ష్మి, స్టాలిన్, ఎన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.